5764

ప్రబుద్ధాంధ్ర

సచిత్రమాసపత్రిక



విడిసంచిక రెండు అణాలు ౬ ౧౧ సంపాదకుడు

సంవత్సర చందా రూపాయి నవంబరు ౧౯౩౫ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

బెజవాడ సరస్వతీ బుక్ డిపోవారి, స్వంత ప్రచురణములు

ఆంధ్రదేశమందు ప్రదర్శింపబడు నాటకరత్నములు	రు.	అ.
సతీ సక్కుబాయి సో॥ రా	0	12
శ్రీ కృష్ణతులాభారము ము॥ సు	1	0
సత్యహరిశ్చంద్రీయము బ॥ ల॥	1	0
బుద్ధిమతీ విలాసము డిటో	1	0
రంగూన్ రౌడీ సో॥ రా॥	1	0
ధరణికోట డిటో	1	4
సతీ అనసూయ డిటో	1	0
గంగావతరణము డిటో	1	0
మహాభక్తవిజయము డిటో	1	0
ద్రౌపదీ వస్త్రాపహరణం ము॥ అ॥	1	0
సావిత్రి శ్రీ॥ వ॥	1	0
చింతామణి కా॥ నా॥	1	0
మధుసేవ డిటో	1	0
సతీప్రతాప్ అనసూయ సో॥ అ॥	1	0
రాధాకృష్ణ పా॥ ల॥	0	12
పాదుకాపట్టాభిషేకము పా॥ ల॥	1	4
జయంతజయపాలము ఆ॥ వ॥	0	12
కృష్ణలీల బళ్లారి కె॥ సు॥	1	4
రామదాసు డి॥ గో॥	1	0
రసపుత్రవిజయం ఇ॥ య॥	1	0
రాణాప్రతాప్‌సింగు డిటో	1	0
చంద్రగుప్త వం॥ శి॥	1	0
దుర్గాదాసు జం॥ శి॥	1	4
రాణాప్రతాప్‌సింహ డిటో	1	0
రాధాకృష్ణ సాంగ్సు చం॥ కే॥	0	12
తులాభారం సాంగ్సు డిటో	0	12
చండీనాటకం ము॥ వే॥	1	0

ఆదిభట్ల నారాయణదాసుగారి హరికథలు.	రు.	అ.
జానకీ శపథము	1	0
రుక్మిణీకల్యాణము	0	12
మార్కండేయ చరిత్రము	0	12
హరిశ్చంద్రోపాఖ్యానము	0	12
అంబరీష చరిత్రము	0	8
ప్రహ్లాద చరిత్రము	0	8
గజేంద్రమోక్షము	0	8
భీష్మచరిత్రము	0	8
పైన వుదహరించిన 8 పుస్తకములు కలసిన క్యాలికో బయిండు.	5	8
బి. బాలాజీదాసుగారిచే రచియింపబడిన హరికథలు		
గయోపాఖ్యానం	0	8
జయప్రదాదేవి చరిత్ర	0	8
నలచరిత్రము	0	8
రుక్మాంగదచరిత్రము	0	8
కుశలవ విజయము	0	8
శశిరేఖాపరిణయము	0	8
సంగ్రహరామాయణము	1	0
దయాకర విజయము	0	8
త్రిశంకు విజయము	0	8
సీతాకల్యాణము	0	8
ద్రౌపదీ మానసంరక్షణం	0	6
కుచేలోపాఖ్యానం	0	6
పురందరదాసు చరిత్ర	0	6
హరికథేతిహాసమంజరి పా 1	0	6
డిటో రెండవభాగము	0	6

మా వద్ద అనేకరకములు గలవు. కోరినవారికి నూఱుపేజీల కేట్లాగు ఉచితముగా పంపబడును.

వలయువారు: **కురికూరి సుబ్బారావు,**

ప్రొప్రయిటరు, సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.

ఆధునికాంధ్ర వాఙ్మయం—తరవాయి

నాళం కృష్ణారావుగారివి	రూ.	అ.
తేనెచినుకులు	౦	౮
పాలతరగలు	౦	౮
గోగీతము	౦	౨
పైడికెడి	౦	౨
ముద్దు	౦	౪

పూజాపుష్పమాలవారివి

చాకిరేవు	౦	౮
బాష్పబిందువు	౦	౮

రావుసాహేబు గిడుగు రామమూర్తి పంతులుగారివి

వ్యాససంగ్రహం	౩	౮
గద్యచింతామణి	౧	౮
బాలకవిశరణ్యము	౧	౮
వ్యాసావళి	౧	౦
ఆంధ్రకవిభిషక్కుల భాషాభేషజము	౧	౦

వ్యాసకుటీరంవారివి

జన్మభూమి నాటిక	౦	౪
ప్రేమాంజలి—పంచమదంపతులచరిత్రం	౦	౫
శుభోదయము	౦	౩
శ్రీ వివేకానంద సందేశము	౦	౨
సుగుణాకరము	౦	౧౪
తూలిక	౦	౧౦
ఆత్మజ్యోతి	౦	౮
సంధ్య	౦	౬

ఉన్నవ లక్ష్మీనారాయణగారివి

మాలపల్లి	౩	౦
నాయకురాలు	౧	౦
సంగీతనాపసాని	౦	౧
సోది	౦	౧
భావతరంగాలు	౦	౧
హరిజన నాటకము	౦	౧

వజ్ఝల వేంకటేశ్వరకవిగారివి

నాగాభంగము	౦	౧౨

గోలకొండ పత్రిక వారివి

గోలకొండకవుల సంచిక	౨	౦
ఉచ్ఛ్రుల విషాదము	౦	౧౨
శబ్దికలనిర్ణయచంద్రిక	౧	౪
సంఘోద్ధరణము	౦	౬
కర్నూలు రాజవంశావళి	౦	౨
రఘువాక్	౦ ౧	౬

మానేమంద రామారావుగారివి

భారతీయ విద్యాచరిత్రము	౦	౧౨
శ్రీమధ్వాచార్యులవారి చరిత్ర	౧	౦

భావరాజు వేంకటకృష్ణారావుగారివి

విదేశయాత్రికులు—ప్రాచీనాంధ్ర దేశము	౧	౪
ప్రాచీనాంధ్రనౌకాజీవనచారిత్రం	౧	౦

కవితాసమితివారివి

వైశాఖి—వార్షికసంచిక	౧	౦
ఊర్మిళాపతనము నాటకం	౦	౧౨
ప్రభవ—ఖండకావ్యాలు	౦	౮
మాతృపూజ పద్యఖండాలు	౦	౪

స్థానాపతి రుక్మిణమ్మగారివి

పూలమాల—ఖండకావ్యాలు	౦	౪

ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రిగారివి

వ్యాసావళి	౦	౪
తెనుగు వీణ, పాటలు—పద్యాలు	౦	౨

కూచి నరసింహంగారివి

ఆత్మసంయమము—అమితవిషయాసక్తి	౦	౬
అనుబంధము	౦	౩

నడింపల్లి వేంకటహనుమంతరావుగారివి

సాహసిక—నవల	౧	౦

మహాదేవ సూర్యప్రకాశరావుగారివి

మునిమాపు	౦	౧౨
వకుళమాల	౦	౧౨

డా. స్వర్ణపల్లిగారివి

వినోదశిల్పము	౧	౪

ఆంధ్రరత్నగ్రంథమాలవారివి

సుందరి	౧	౦

మద్దులపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి

చతుర్దశమనుచరిత్ర	౦	౮
సుభాషితములు	౦	౧

పార్నంది రామశాస్త్రిగారివి

శ్రీమహాభారత విమర్శ	౦	౮

రాయసం శేషగిరి రావుగారివి

కొతమామా (నాటకం)	౦	౧౨

రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారివి

నాటకోపన్యాసములు	౦	౧౨

సాహితీ సమితివారివి

సఖి. మొదటిసంపుటం. నాలుగు సంచికలు. కాలికోబయిండు.	౩	౧౨

డా. శతకోపాచార్యులుగారివి

జగత్కథ (వెల్సు వరల్డు హిస్టరీ)	౩	౦
తాతాజీవితము	౦	౧౦

మొసలికంటి సంజీవరావుగారివి

బక్సారుయుద్ధము చరిత్ర	౦	౧౨
ఔరంగజేబు పాదుషా	౦	౧౨
సిందుబాదుకథలు	౦	౫

మునిమాణిక్యం నరసింహారావుగారివి

కాంతం కథలు	౧	౦
నేనూ మా కాంతం	౦	౪
వక్రరేఖ	౧	౦
ఉపాధ్యాయుడు	౦	౮

రెం. లక్ష్మీనరసింహంగారివి

హృదయవిహంగము	౦	౪

నడింపల్లి జగన్నాథరావుగారివి

ఆంధ్రమహాసామ్రాజ్యము (సాదా)	౧	౪
క్యాలికో ఉత్తమప్రతి	౨	౮
Age of Mahabharata	1	0

చెలికాని సత్యనారాయణగారివి

జడగంటలు	౦	౮
రహస్యరేఖ	౦	౮
చక్రపాణి	౦	౮

గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారివి

నోటు	౦	౧౦
మహారాజా	౦	౪
నీతిధర్మము	౦	౪
సంపూర్ణస్వరాజ్యము	౦	౪
శ్రీరామచరిత్ర	౨	౮
ప్రపంచచరిత్ర (గ్రీసు) ౧ మొదలు ౩ భాగాలు భాగం ౧కి	౦	౮
నాలుగవ భాగము	దొరకుటలేదు	
Neglected Emperorpoet	0	8
Spiritual Swadesi	1	0
Age of Vemana	0	6

మార్కండేయభవనం వారివి

సచ్చిదానందం (యూనివర్సిటీ పోటీకి వ్రాసిన నవల)	౧	౦
కథాకావ్యము (పద్యాలు)	౦	౧౨
కథాకావ్యము (వచనం)	౦	౧౨

మొంపటి సత్యనారాయణగారివి

అక్బరు సార్వభౌముడు	౦	౮

వలయువారు. కలాభివర్ధనీ పరిషత్తు. కలబరగి వారి యింట్లో, ఇన్నీసుపేట రాజమండ్రి అని రాసికోవాలి.



సంపుటము ౬ రాజమహేంద్రవరము ౧౦ నవంబరు ౧౯౩౫ ౧౧ వ సంచిక

మళ్లీ అయిదు కొట్టేదాకా............?

సుబ్రహ్మణ్యశాస్త్రి—సంపాదకుడు

"ఇదిగో..................ఇదిగో"

"...................."

"ఏమండోయ్ !"

"...................."

"......ఇలా చూడండీ"

"...................."

"......మెళుకువ రాలేదూ ?"

"...................."

"......మిమ్మల్నే నండీ"

"ఊ........."

"లేవరూ ?"

"...................."

"......ఇంకో మాటు చూడండీ"

"...................."

"మీగుట్టు మీపెదిమలు బైటపెడుతున్నాయి లెండి......వోస్"

"...................."

"ఏంనవ్వుకుంటూ రండీ లోవల్లోవలా ?"

"...................."

"......వులిక్కిపడ్డారా పాపం ?"

"ఏమిటీ అంటున్నావూ ?"

"తెల్లవారింది"

"వెలుగు—"

"పొద్దే పొడిచిం దండీ"

"అబ్బా! ఎంత బండనిద్దర పడుతోందీ యీామధ్యా!"

"రాత్రిళ్లు చాలా శ్రమపడుతున్నారు కాదూ మరీ?"

"వొప్పుకున్నావా ?"

"......మీారంత కష్టపడి నాటకం రాస్తూవుంటే—"

"రాస్తూవుంటే ?"

"పదకొండుగంటలదాకా కవిత్వం చేస్తూ కూచుంటున్నారు కనక—రాత్రంతా సరిగా నిద్రలేక—తెల్లవారగట్ల చల్లగాలికి గాఢనిద్ర పట్టిపోతోంది"

"అయితే ?"

"అంచేత మెళుకువ రావడం లేదు"

"రాకపోతే ?"

"పెందలాడే లేవలేకపోతున్నారు"

"లేవలేకపోతే ?"

"నడే. నేను లేపాను"

"నువ్వెంతసేపయిందీ లేచి ?"

"..............."

"అప్పుడే నీళ్లు పోసుకోడమూ, ముస్తీబు కావ
డమూ—"

"ఇప్పుడే అయింది. పొద్దెక్కి పోవడంవల్ల మిమ్మల్ని లేపుదా మని—"

"నువ్వు లేచినప్పుడే యెందుకు లేపావు కాదూ?"

"తెల్లవారుజాములో నేనా కాస్త సుఖంగాని నిద్ర పోకపోతే మీకు జబ్బుచెయ్యదూ?"

"నీకో?"

"నాకేం? మీరు ఆఫీసుకి వెళ్ళాక పన్నెండు గంటల దాకా నేను పడుకుంటూనే వున్నాను కాదూ?"

"అలా చెప్పుమరీ!......అయినా నువ్వు చీకటి వుండగానే లేవడమూ, నేను పొద్దుపొడిచినాకా పడుకోవడమూ—ఈ యెడముగుడు లేమీ బాగా లేవు రుక్కూ"

"ఇంచక్క వున్నాయి"

"అయితే నాకేం?"

"నాకు మాత్రం యేం?"

"..................."

"..................."

"మరి లేవనియ్యి"

"..................."

"మంచం దిగివూరుకున్నా వేం?"

"ఏం?"

"లేవనియ్యి"

"బాగానే వుంది......"

"చేతు లందిస్తే యేమవుతుందీ?"

"ఊ—వ్—వ"

"ఏంతప్పుమాట లన్నానూ?"

"ఎవ రేనా వింటే?"

"పోనీ మాట్లాడను లే......"

"నాచేత కాదు బాబూ"

"అనలే చెడింది"

"ఏంగుమస్తారండీ?"

"..................."

"మళ్ళీ పడుకుంటే—పోనీ నాకేం? ముఖం కడుక్కోడానికి పెట్టిన నీళ్ళు చల్లారిపోతాయి. నీళ్లుపొయ్యి ఆరిపోతుంది"

"కొంగుకొంచు లెగననతో స్తే సరి"

"డికాక్షన్ చల్లారిపోతే?"

"ఇంకా......మెల్లిగా......"

"కాఫీ సంగతి చెవినిపడితేనే మీకెంత చురుకు వచ్చిందీ, అది కంఠంలో పడితే—"

"పంజాబ్ మెయిల్"

"బాబోయ్!"

"తొందరగా పద"

"చన్నీళ్లు పోడవా"

"చన్నీళ్ళు కాచావా నువ్వూ?"

"తొరపడాకు, కండీ"

"అంతేకదా?......ఇంత ప్రేమతోటీ లేపి, చివరికి చన్నీళ్ళలో మునగ మంటా వేమో బాబూ—"

"పా—పం"

౨

"పంచదార చాలదు"

"..................ఏం?"

"......ఎక్కువయింది. కసింత డికాక్షన్ పొయ్యి"

".........చూసుకోండి"

"..................."

"చాలా?"

"ముక్కటికే వచ్చింది. ఇంకేం చూడనూ?"

"ఈమాటు పాలు చాలాయి కాదు...కదూ?"

"హా—హా—హా"

"బాగుంది యుక్తి"

"కనిపెట్టేశావ్!......ఏదీ? అరకప్పేనా వుందా నీకూ?"

"నాకిదే యెక్కువ"

"ఛా........."

"చాల్చాల్చాలు......అంతా నాకే యిచ్చేస్తారా యేమిటండీ?"

"ఈమాటు పుచ్చుకుందాం...మరి కానియ్యవేం?"

"పుచ్చుకోడానికి అసలు మీకు గుక్కెడేనా లేందే"

"ఇందాకా నీకో?"

"......................"

"......................"

"కోపం వచ్చిందా?"

"రాదా యేమిటి నువ్వు చేసిన పనికి?"

"..........ఏం?"

"గడ్డం పట్టుకున్నప్పుడు......ఇక యిద్దరికీ సమానంగా పంచు మరి"

"..........ఏం?"

"నాకెక్కువ యిచ్చావు"

"..........సరిగా లేదూ?"

"ఇంకాస్త తీసుకో"

"చూడండి"

"......................"

"ఇంకాస్త"

"......................"

"ఇంకో రెండుచుక్కలు"

"......................"

"ఒక్కచుక్క"

"గ్లాసు పట్టుకురానా?"

"అరచుక్క......ఆ! సరిపోయింది. ఇక పుచ్చుకో......"

"మీతో సరిగా వాటా పెట్టాలా నాకూ?"

"కష్టపడి తయారుచేసినందుకు నీకే యెక్కువ వుండాలి న్యాయానికి"

"మరి ఒక్కచుక్కా — అరచుక్కా — అంటూ తూచినట్టు పంచారేం?"

"ఓడిపోయాను......"

"దురుసుతనం యెప్పుడూ పనికిరాదనుమండీ"

"......................"

"తప్పుమాట అన్నానా?"

"......................"

"మళ్లీ కోపం వచ్చిందా?"

"......................"

"ఏంచేస్తే పోతుందో చెప్పండి మీ కోపం?"

"నావాటా నీవాటా కలిపి—"

"నోటికి పోతుందా?"

"పానశాలరాయుడు లాగ—"

"మహాబాగా జ్ఞాపకం చేశారండి. మంగళగిరి వెడదామా వోమాటు?"

"ముందీ సంగతి తేల్చు"

"అయితే వొకటి చెప్తా వినండి"

"ఏమిటది?"

"ఎల్లుండి మీరు విశాఖపట్నం వెడతారు కాదూ!"

"వెడితే?"

"అప్పుడు నావాటా, మీవాటా కూడా నేనే పుచ్చుకుంటాను లెండి"

"అక్కడ నేనే మరో కప్పు యెక్కువ పుచ్చుకుంటానేమో?"

"నేను చూడవచ్చానా యేమిటి?"

"నేనుమాత్రం చూడవచ్చానా యేమిటి?"

"......................"

"మాట్లాడవేం?"

"......కాఫీ చల్లారిపోతోంది చూశారా?"

"అదిగదీ! చివరికి అలా తీసుకురావాలి పాయింటు దగ్గిరికి......మరి కానియ్యి......"

"......................"

"......................"

"ఏమండీ! మంగళగిరి మాట చెప్పరూ?"

"......వెళ్లాలని వుందా?"

"ఎన్నాళ్లనించో వుందండీ. ఒక్కమాటు వెడదాం. మళ్లీ నాలుగురోజుల్లోనే తిరిగివద్దాం. ఏం? పాతిక రూపాయలే కాదూ జీతం నష్టం?"

"......పైగా ఖర్చులో?"

"మూడో క్లాసులో వెడదాం......"

"......................"

"ఏం, నవ్వుతారేం?"

“అది మాత్రం వూరికే వస్తుందా ?”

“ఏదయినా చోట అయి దయితే చాలు. అది లాభం కాదూ ?”

“......ఒక్క షరతుకి ఒప్పుకుంటావా ?”

“......ఏమి టదీ ?”

“......మనం......దేవుడికి సమర్పించడం...... పానకం కాదు”

“మరేమిటీ ?......”

“.....................”

“......కాఫీ యిద్దామా ?”

“.....................”

“మీ భక్తికి తప్పకుండా మెచ్చుకుంటాడు”

3

“ఒక్కమాటు గదిలోకి వస్తానండీ”

“ఎందుకూ ?”

“.....................”

“రహస్యమా ?”

“.....................”

“అంత తొందరా ?”

అప్పుడే ఆలస్యం లోనే చేరిపోయింది”

“అయితే అడగడ మెందుకూ ?”

“.....................”

“ఉండువుండు. కుర్చీ వెనక్కి జరుపుకోనియ్యి”

“మీరు లేవనక్కరలేదండీ”

“రాణీగారికి ప్రత్యుత్థానం—”

“అబ్బ!”

“ఇదిగో సింహాసనం. దయచెయ్యాలి !”

“............నాకేం ?”

“అదేమిటి ?”

“ఊఁ అంటే అయిపోయేదానికి ఆలస్యం చేసుకుంటున్నారు మీరు”

“తగిన ఫలం వుండకపోదులే”

“.....................”

“ఊఁ... ..ఏమిటి తరవాయి ?”

“మీకు కాఫీ సరిపోయిందా ?”

“.....................”

“తృప్తి అయిందా ?”

“ఆమాటెందుకూ యిప్పుడూ ?”

“చెబుదురూ !”

“ఇప్పటిదాకా జ్ఞాపకమా ?”

“వులకం !”

“.....................”

“ఉండండి.........చెప్పరూ ?”

“జ్ఞాపకం చేసుకోనియ్యి”

“.....................”

“మనస్సు చెదిరిపోతోంది”

“...ఇంకా...పోతోందా...మెల్లిగానూ ?”

“హాయ్......హాయ్ ! ......పొరపాటు. ...... ఏదీ ?......”

“.........వుండండి”

“......నువ్వో......వుండరాదూ ?”

“......చూశా......రా ?”

“.....................”

“ళ్ళీ..................”

“.....................”

“ఇక లేవనివ్వండి”

“వచ్చిన పని—”

“ఇంకెందుకూ ?”

“సెబాస్!......రుక్కూ !”

“.....................”

“రుక్మిణీ !”

“.....................”

“నాకేసి చూడూ”

“.....................”

“సిగ్గొచ్చిందా ?”

“.....................”

“ఛా!...ఇలా చూడూ......నీరుణం తీర్చుకోడం ఎలాగా ?”

“......నామాట కేం, మీకవిత్వం మీరు చేసుకుందురూ”

"అవునవును. దీని కదే తగింది. కవిత్వాని కింతకంటె వృద్ధిపథం యేం వుంది! వురకలు వేసుకుంటూ వచ్చేస్తోంది ప్రవాహం"

"అయితే, నేను వాకట్లోకి వెళ్లిపోతాను బాబూ అందులో మునిగిపోతా నేమోనూ"

౮

"రుక్కూ!"

"......................"

"రుక్మిణీ!"

"......................"

"రుక్మిణీ దేవీ!"

"......................"

"హృదయేశ్వరీ!"

"......మీకు లేకపోతే పోయింది, నాకేనా వుండొద్దుటండీ సిగ్గూ?"

"వద్దన్నా రెవరూ?"

"మీ ధోరణి చూస్తే సంసారం అంటే నాటకం అనుకుంటున్నట్టున్నారు మీరు"

"అనలిప్పు డేం వచ్చిందీ?"

"ముద్దుగను పేర్లూ పెట్టి పిలిస్తే—"

"పిలిస్తే?"

"వాళ్ల జానకమ్మ ముక్కుమీద వేలుపెట్టుకుంది వినీ"

"పానకంలో—"

"స్స్! వినపడుతుం దండీ"

"ఎక్కడుం దేమిటి?"

"ఇప్పు డిప్పుడే గుమ్మం—"

"ఎక్కిందా దిగిందా?"

"మీ పిలుపుల వరస చూసి బేజా రయిపోయి, వచ్చిన దారినే వెనక్కి మళ్లింది"

"ఇంకేం మరీ?"

"వినపడితే?"

"ఇప్పుడూనా?"

"......................"

"......................"

"ఎందుకూ పిలిచారూ?"

"కూచో చెబుతాను"

"......................"

"కూచోమరి"

"ఇలా చాలదూ? ఇది బాగా లేదూ?"

"అదో అందం; కాని నీ మొగం చూడాలంటే వెనక్కి విరగబడాలి. నువ్వు కుర్చీలో కూచుని నేను వెనక నిలబడితే మరీ బాగుంటుంది. కాదూ?"

"మరే—పా—పం......పోనీ యిప్పుడో?"

"అంతగా విరగబడనక్కర్లేదు"

"...................."

"ఇందాకటికంటేనూ నయం"

"ఈమాటో?"

"మెల్లిగా అడుగుతున్నావా?...... వొళ్లు గరిపొడుస్తోంది......పారవశ్య—ం—"

"మీ కవిత్వం— చెడగొడుతున్నా నని—కో—ప—పడ—కం—డేం?........అ-బ్బా! అ—బ్బా!......"

"...............ప్చ"

"......బాబోయ్!......"

"భయంలేదు, భయంలేదు. హెడ్‌మాస్టరుగార్ని పిలుస్తున్నాడు వాళ్ల జవాను"

"అమ్మయ్య!"

"ఎవరైనా మొత్తానికి రసభంగం చేశాడు వాడు. అయితే లే, యిలా రా, కూచో"

"గుండె లింకా కొట్టుకుంటూనే వున్నాయండీ"

"అమోఘమైన చికిత్స చేస్తాలే, మరి కూచో..."

"......వుండండీ......ఎందుకో చెప్పండీ"

"......................"

"పద్యం రాశారా? దేనిమీద చెప్పరూ?"

"చూపిస్తా గదూ?"

"చదవండి"

"నువ్వు చదువూ"

"కవులు తమ పద్యాలు తామే చదవడం కూడా తప్పు కాదుగదా కొంపతీసి ?"

"నీలాంటివాళ్ళ దగ్గిర చదవడానికి కూడా యోగ్యత వుండాలి"

"బా—గా చెప్పారు, కనక మీరే చదవండి"

"అయితే విను—"

జాల మొకింతయున్ సయిపజాలని..................

... ...ఒక క్రొక్కళ్లపై

వ్రాలి, కవుంగిటన్ బెనగు పట్టుల నిగ్గులు దేరుప్రేమ...

............అత్యున్నతయనమ్ముల ముగ్ధల దిద్ది తీర్చుతన్.

"......మధ్యమధ్య ఖాళీ లట్టే పెట్టారేం ?"

"చేతకాక"

"వులకం !"

"వేళాకోళం కాదు. అయినా నువ్వు పూర్తిచెయ్యి చూస్తాను"

"....................."

"కానియ్యి మరీ......పొరపాటున నే నెత్తుకున్నాను గాని, అస, లిది, కవయిత్రీమణుల్లు లెత్తుకోవలసిన ఘట్టం. అయితే, నువ్వు పూర్తిచేస్తే మాత్రం యిక నా తప్పుండదు"

"అ—లా—గే! పా—పం!......అయితే—మరి—మెక్కిరిపించరుకదా ?"

"అబ్బే"

"తప్పైస్తే దిద్దుతారా మరీ ?"

"నాతర మయితేనూ"

"చూశారా !"

"దిద్దుతాలే, దిద్దుతాలే"

"......నవ్వేకం దేం ?"

"....................."

"......ఓరచూపులు చూస్తున్నారు"

"ఎంతసేపూ గునవడం!"

"అన్నీ కుదరాలా మరీ !......

జాల మొకింతయున్ సయిపజాలని రాధయు—

"రాధా ?"

"మరెవరూ ?"

"....................

జాల మొకింతయున్ సయిపజాలని రుక్మిణియున్—

"నేను చెప్పలేదూ ? మీరెప్పుడూ నా మీదే పట్టిస్తారు......"

"ఇదిగో"

"....................."

"ఇలా రావూ ?"

"ఏమో బాబూ !"

౫

"ఏమంటావ్ ?"

"మీరే మంటారూ ?"

"నిన్ను వెళ్ళ మంటాను"

"....................."

"దసరాకి వెళ్ళక, దీపావళికి వెళ్ళక, సంక్రాంతికి సంకురాత్రి కేనా వెళ్ళకపోతే ఘోరకలి అనిపించుకోదూ ?"

"....................."

"సైగా, మీచెల్లెలూ మరిదీ కూడా నాలుగురోజుల కిందటే వచ్చారుట"

"....................."

"సరుసు మనం బొంబాయిలో వుండిపోయాం కనక నెపం లేకపోయింది. ఈయేడు ఇక్కడనే వుండికూడా—"

"మీకు సెలవు లేనప్పు డేం చేస్తామూ ?"

"నువ్వు వెళ్ళడాని కేం ? నేను శరీరం అమ్ముకున్నాను. నీకేం అడ్డూ ?"

"నేను మనస్సూ, హృదయమూ కూడా ధారపోసుకున్నాను......"

"......ధన్యోస్మి......రుక్కూ ! మాటిమాటికీ నీయెదటే నిన్ను స్తుతిచెయ్యడం పెద్దమనిషితరహా కాదు. మూడువందల రూపాయల జీతమూ, బాధ్యత గల పదవీ నీకాలిగోటికి పోలవు. అవేనా, నువ్వు నాపాలిటి భాగ్యదేవతవు కనకనే వచ్చాయి. నిజంగా నాఅంత సిరిగల భాగ్యశాలి మరొకడు లేడు ; కాని మీ అమ్మగారూ, మీ నాన్నగారూ పెద్దవా రైనారు. వారి ముచ్చట్లకి లోటు చెయ్యడం—"

"మీరు రాకుండా—మిమ్మల్ని విడిచి నేను వెళ్ల లేనండీ"

"ఇలా చూడూ......ఇదిగో......ఒక్క క్షణం నా మొహం విడిచిపెట్టి నాకేసి చూడవూ?"

"....................."

"ఒక్కమాట విను. అంతే"

"....................."

"పోనీ, అవిరళీకిక పోలంగా నేనా వొక్కమాటు మొగం యిలా తిప్పుగో"

"....................."

"......వెళ్ళవూ?"

"....................."

"నలుగురూ నాలుగు విధాలా నన్నంటారు"

"ఎవళ్ళ మంచిచెడ్డ లెవళ్ళకి తెలుస్తాయీ?"

"......ఇంకేం చెప్పనూ?"

"కథ చెప్పండి"

"శాస్త్రం చెప్పినట్టుంది......చివరికి మీ అమ్మగారికి నీమీదకూడా కోపం వస్తుంది"

"......చిన్న వుత్తరం చూడండి"

"నీకు కూడా రాశారూ మీ నాన్నగారూ! ఇంకేం?......ఇది మీ అమ్మగారి దస్తూరీ"

"చదవండి"

"నాగన్నతల్లిని దీవించి—"

"ఇంకా ముందు"

"మీ రిద్దరూ రావడమే—"

"ఇంకా ముందు"

"పోనీ, అతగాడికి సెలవు పుట్టదంటే నిజమే. అయితే, నువ్వేనా తప్పకుండా రావాలి. తప్పదు. నువ్విదివరకే రానందుకే చెల్లాయి నన్ను నిలవనివ్వడం లేదు. నీజవాబు చూసుకుని, నువ్వు రమ్మన్ననాటికి మీనాన్నగారు వస్తారు......చూశావా? మీ అమ్మగారు రాసింది చాలా న్యాయంగా వుంది......పోనీ, పీలుంటే నేను రానివ్వనా?"

"రెండో వుత్తరం కూడా చూడండి"

"......ఇది మీ చెల్లాయి రాసింది. ఇప్పుడేనా వెళ్ళకపోతే—"

"చదవండి"

"అక్కయ్యకీ, అక్కయ్యద్వారంగా బావగారికీ నమస్కారాలు—"

"ఇంకా ముందు"

"నేను మొన్న ఆదివారమే నవరివారంగా—సెబాస్! మహామంచిమాట వేసింది మరదలిక్కడ"

"పదిబంతుల తరవాత చదవండి"

"బావగారికి సెలవు లేకపోతే నీకూ సెలవు లేదాయేమిటమ్మా?—చూశావా? చివరికి ముక్తాయింపు నామీద—"

"మరో నాలుగుబంతులు దాటించి చదవండి"

"రేపు సాయంత్రం—ఆరుగంటలకి—రైలుకారులో వస్తావా, సంతోషమే. లేకపోతే, నీకోసం—అంటే నిన్నిక్కడికి తీసుకురావడానికి ఎల్లుండి పొద్దుటి పాసెంజరులో నేను వస్తున్నాను అప్పటికేనా నువ్వు ప్రయాణం తెముల్చుకుని, నాకోసమేనా స్టేషనుకి వస్తే, అక్కణ్ణుంచే వెనక్కి మళ్లి, మెయిలెక్కి మనం కాకినాడ రావచ్చు......చూశావా?...ఇక మోటతనం అనిపించుకుంటుంది. నామాట విను"

"....................."

"పోని, వచ్చి మీఅక్కయ్యని తీసుకువెళ్లవలసిందని మీచెల్లాయికి రాయనా?"

"ఓపని చేస్తారా?"

"ఏమిటదీ?"

"కోప్పడరుగదా?"

"ఎప్పుడేనా వుందా?"

"....................."

"....................."

"చెప్పెయ్యనా?"

"ఆలస్యం దేనికూ?"

"మాచెల్లాయినీ మామరిదినీ—"

"ఇక్కడికి తీసుకువద్దామా? చాలా బాగుంది"

"....................."

"సెబాస్!......అయితే వెళ్లి పిలిస్తే గాని బాగుండదు......పగలు వీల్లేదు కనక రాత్రిబండిలో వెళ్లి పిలుచుకు రానా?"

"రాత్రి నే నొక్కత్తినీ వుండనా యిక్కడా ?"

"తెల్లవారే టప్పటికి వచ్చెయ్యనూ ?"

"నా కేమీ తోచదండీ......ఒక్క కును కేనా రాదు. తెల్లవారే దాకా మంచం నడు మెక్కి కూచోవాలి"

"పోనీ, మనం యిద్దరమూ వెడదామా ?"

"ఏం బాగుందో బాగుంది. ఈమాత్రం భాగ్యానికి—"

"మీ చెల్లాయి కోసం కాదిదంతానూ. మీ మరిది—"

"అతిగా డేం ఆకాశంనుంచి వూడిపడ్డాడా యేమిటి ? నే నుత్తరం రాస్తాను జవానని పంపండి"

"నాకు ధైర్యం చాలడం లేదు"

"అదంతా నేను చేస్తాను కాదూ ?...మా చెల్లాయి మాటకి అడ్డు చెప్పగల డేం అతనూ ?"

"అసలు మీ చెల్లాయి మాట ?"

"అది వొట్టి వెర్రిపిల్ల. నావుత్తరం చూసిం దంటే యెగిరిగంతు వేసుకుంటూ వస్తుం దది"

"అయితే చిక్కే"

"ఏం ?"

"ఇదేమి టండోయ్, మీ మరదలు—అంటూ నలుగురూ నన్ను చూసి నవ్వుతా రేమో గదా ?"

"......మీ కొంటెమాటలు..... ఏం ?"

"హాయ్, హాయ్ !"

"..................."

"బుగ్గపోటుకంటే యిదే బాగుంది. పార్వతీ పరమేశ్వరుల కేనా యింత యేకీభావం వుండదు"

"నాకు కోపం వచ్చిందంటే బాగా జరగదు, ఏమను కున్నారో !"

"ఏదీ, ఆమాట నా కేసి చూస్తూ అనూ"

"............ఏమండీ, మాచెల్లాయిని తీసుకు రావద్దూ ?"

"నేను వద్దనగలనా!, కాని వారి నిద్దర్నీ తీసుకు వచ్చి మీఅమ్మగారినీ, మీనాన్నగారినీ—"

"వచ్చిపులుసూ అన్నమూ తినమని వండుకుల్లో వారి నిద్దర్నీ అక్కడ అట్టేపెడతామా యేమిటి ?"

"అలా అన్నావు బాగుంది. ఈమాటు నాకు నచ్చింది"

"ఉత్తరం రాసి తీసుకురానా ?"

„తీసుకురా,,

„ఎందు కేనా మంచిది, మానాన్నగారికీ, మామరిదికీ కూడా మీరు రాయండి"

„అలాగే,,

„మాఅమ్మగారికి మాత్రం నేనే రాస్తాలెండి,,

„సరే"

„....... పోనీ, యీపాటికి వంట అయిపోతుం దేమో, కుక్కరు దింపి, అన్నీ సిద్ధం చేసి మిమ్మల్ని పిలవనా, ముందు వుత్తరాలు రాసుకురానా?,,

„పది నిమిషాల్లో రాయలేవూ?,,

„అంతసే పెందుకండీ నాలుగేసి మాటలు రాయడానికీ ?"

„పుట్టింటికి వుత్తరం రాయడం అంటే కలమూ కాగితాలూ పుచ్చుకూచోడం తొరగా తెమిల్తుంది ; కాని ముగించడం మాటలతో యెప్పుడూ కాదుగా?,,

"అలాగే ?.........ఎప్పుడో, పొద్దున్న అనగా పుచ్చుకున్న కాఫీ. మీరు రాయమన్నారు కనక విధి లేక వొప్పుకున్నాను గాని, లేకపోతే, కసింత ధారకం పడితే గాని నావల్లకాదు బాబూ వుత్తరాలు రాయడం. కాకపోయినా, మావాళ్ల కసలు వుత్తరమే అక్కర్లేదూ. కాకిచేత కబురు పంపితే వచ్చేస్తారు"

"అయితే యిక వుత్తరం యెందుకూ కాగితాలు దండుక్కి ?"

"మామరిదికి రాయా లన్నారు కాదూ మీరూ!"

"అతనికి నేను రాస్తాను కదూ!"

"మీతమ్ముడికి మీరు రాశాటప్పుడు మాచెల్లాయికి నేను రాయకూడదు టండీ!"

"..................."

"కాకపోయినా, మీరు రాత పూర్తిచేసి భోజనానికి వచ్చేదాకా నేను గోళ్లు గిల్లుకుంటూ కూచోడమే కాదుటండీ!"

"...................."

"పోనీ, మా అమ్మగారికీ, మా చెల్లాయికీ కలిపి వొక్క వుత్తరమే రాస్తాను లెండి మీ కంత కష్టంగా వుంటేను"

"...................."

"మా నాన్నగారికి మాత్రం, మీరు రాసిన వుత్తరంలోనే నాలుగుబంతులు, కింద, రాస్తాను......సరా!"

"ఇక నువ్వు రాయం దల్లా మీ మరిదికొక్కడికీని"

"మీరు రాయవలసిం దంతా రాశాక, "మీ వదినగారు యిక్కడికి రావలసిం దని నీకు రాయమని మరీ మరీ చెప్పిం దని మీరే రాసేయండి వొక్కమాట"

"మొత్తానికి నాటకంలో వొక్క అంకం అంత గ్రంథం నడిపావు"

"కష్టపడకుండా మీ నాటకంలో కొక అంకం దొరకడం మీకే నయం కాదూ!"

"అయితే, తక్కింది కూడా పూర్తిచేసిపెడతావా నువ్వు?"

"మామ్మో! కష్టపడి నేను రాస్తే, మీరు రాసినట్టు ప్రకటించుకుంటారు కామోను పాపం"

"పురుషుల అవ్యాజకరుణాకటాక్షంవల్ల, తెనుగుదేశంలో, యిప్పుడు, అక్షరజ్ఞాన మేనా లేని స్త్రీ లెంతమంది కవయిత్రీమతుల్లు లయిపోతున్నారో మరిచిపోయావా?"

"ఆసంగతి తెలిస్తే, ఆస్త్రీలు, ఆపురుషుల కేలాంటి సత్కారం చేస్తారో యేమేనా వూహించారా మీరెవ్వరేనా?"

"......గట్టిచిక్కే తెచ్చిపెట్టావు"

"దీంతో అయిపోయిం దనుకున్నారా యేమిటి? ఆంధ్రమహిళాసభలో యీ విషయం వొక తీర్మానం కూడా నెగ్గిస్తాను చూస్తూవుండండి"

"వద్దువద్దు. ఇంతటితో చాలించు నీకు పుణ్యం వుంటుంది. ఆ ఆడంగిరేకలవారిని అలాగేనా బతకనియ్యి. మరి వెళ్లి వుత్తరాలు రాసుకురా"

"నిమిషంలో వచ్చేస్తా నండీ; ఏం?"

"తొరగా వెళ్లు"

"......మీకు భోజనానికి ఆలస్యం అయిపోయింది పాపం! పోనీ, భోజనా లయినాక రాసి ఆఫీసుకి పంపిస్తా నండీ"

"ఏమీ ఆలస్యం కాలేదు. ముందు వుత్తరాలే రాసుకురా"

"మాటల్లో పడి ఎంతపని చేశానూ!......"

౬

"......ఇవాళ చేమకూర మంచి పాకాన పడింది సుమా!"

"మీరు నాహృదయం అంతా వుత్సాహంతో నింపేశారు కాదూ?"

"అయినే!"

"అంచేత పోపు సరిగా పడింది"

"అహా కథా! అలా అయితే, నువ్వు చేసిన ఆదరం నన్నానందసాగరతరంగాలమీద వూపెయ్యలేదూ!"

"......ఎటొచ్చినా విసుగు నామీదే"

"తప్పుతుందా మరి! నాలుగుగోడల మధ్యా వున్నంతసేపూ స్త్రీకి వుండే బాధ్యత పురుషునికేం వుంటుంది!"

"......అయితే, మొగాడు కొంక నక్క అయితే ఆడ దేం చెయ్యగల దండీ?"

"తల్లి, బాధ్యత తెలిసిం దయితే వా డలా కొంక నక్క కాడుగా?......"

"........................"

"దీనివల్ల మొగాడు ఏంచేసినా చెల్లిపోతుం దనీ, ఆడదానికి, సంసారంలో, కష్టం తప్ప మరేమీ లేదనీ అనుకోకు. మొగాడు సంసారంలో కేవలమూ వుపకరణం... వివరంగా చెబుతాను విను. మొగాడు పదునైన బాకు అనుకో. పిరికి తెలివితేటలను పట్టే కాదూ ఆబాకుకి వినియోగం?"

"అయితే, మన పెద్ద లంతా ఆబాకుని చంటిపిల్లల చేతి కిస్తున్నా రన్నమాట కాదు టండీ?"

"ఇంకా సందేహమేం?......చదువు చెప్పించక—చిత్తానికి పరిణతి కలిగించక—హృదయానికి వుత్తేజనం యివ్వక—చిన్నతనంలోనే ఆడదానికి పెళ్ళిచెయ్యడం అంటే అంతే కాదూ అర్థం?"

"......మీనాన్నగారు మంచివారు. కారుటండీ!"

"కనక నే నే నదృష్టవంతుణ్ణి—"

"రెండు ముక్కలు వెయ్యనా?"

"ఇంకెందుకూ, చారుకూడా అయిపోయాకా ?"

"................"

"...................."

"ఎంత కమ్మగా వుందో మీగడ !......"

"ఎంత తియ్యగా వున్నాయో పాలు !......"

"కొత్తగొల్లోడు మహా మంచివాడు సుమండీ పాపం"

"పండగల్లో వాడికి అవీ, యివీ పెట్టకపోతే మాత్రం తెలుస్తుంది పాపమో పుణ్యమో"

"పెద్దపండుగనాడు కళ్యాన్ని తీసుకుని విందుకు రమ్మన్నా నండీ వాణ్ణి......"

"......మంచిపని చేశావ్ ! అయితే యీపండుగల్లో మన యింటో వుండేవాళ్ళంతా జోడాలే అన్నమాట......"

"......అలా అయితే వో చిక్కు వచ్చిందే ?"

"ఏమి టదీ ?"

"......పనిమనిషి వితంతువు కదా ?"

"ఓహోహో ! చిక్కే !......అయితే పండుగ నాలుగురోజులూ దాని కోడల్ని రమ్మను పనికి. పెద్ద పండుగనాడు, దాన్ని, మొగుణ్ణి తెచ్చుకోమను విందుకి"

"ముసలిముండ యేడవదూ ?"

"ఏడ్చినా సరే, ...మరేం చేస్తాము ? మన యింటో విజ్జోడు వ్యవహారాలు పనికిరావు కాకపోతే, దానికి పెట్టవలసిం దేదో కోడలి కిచ్చి యింటికి పంపేసెయ్యి"

"అంతే కదా పాపం ? మహా మంచి ముండ సుమండీ అదీ ?"

"అంచేత నేనా యేమిటి ముండ అంటున్నావు ?"

"...................."

"నవ్వుకుని వూరుకుంటావేం ?"

"మీమీద సొడ్డూ"

"నిన్న రాత్రి ముందు నువ్వే లేచావుగాదూ ?"

"అ—వ్—వ"

"ఏం ?"

"చాల్లెండి నవ్వుతున్నారు. ప్రతీపూటా యిద్దరమూ ఏకబంతిని తింటున్నా మని అందరికి తెలవాలి కాబోలు"

"ఇదివరకే తెలుసు నండిరికీసి. మనల్ని చూసే హెడ్ మాష్టరుగారు కూడా యేకబంతి మొదలు పెట్టారు"

"కూచోండి అలాగ మీయిష్టం వచ్చినంత సేపు"

"...................."

2

"ఈరెండాకులే. ఇవి వేసుకోకపోతే నన్ను చంపుకుని—"

"సుకూ! నువ్వు నన్నలా విడిచిపెట్టలేకుండా వున్నావో, నిన్నూ నే నలాగే విడిచిపెట్టలేకుండా వున్నాను ; కాని అప్పుడే పదకొండూ అయి దయింది. ఇక్కడికే అయిసు—"

"ఆఫీసు కంపెనీకి మీరే పెద్ద కదా, మిమ్మల్ని అడిగేవా రెవ రండీ ?"

"నేనే తప్పు చేసి యిక గుమాస్తాల నేం ముదల కించనూ ?"

"...................."

"మళ్లీ చిలక చుడుతున్నావు. చూశావా ?"

"ఇక మిమ్మల్ని బలవంతపెడితే అడగండి, ఈచిలకలో నగం......"

"..........ఇక లే"

"..........ప్చ..."

"..........పాగా"

"..........జుట్టు కొంచెం చెదిరిం దండీ"

"పాగా పెట్టుకుంటే.........ఏం ?"

"...................."

"...................."

"...................."

"లోపలికి వెళ్ళు"

"మీరు సైకిలుదగ్గిరికి వెళ్లండి"

"............ఇక వెళ్ళు"

"సైకిలు స్టార్టు చెయ్యండి"

"............ఊ"

"ఎక్కండి"

"............వెళ్ళు మరి"

"ఒక్క నిమిషం......అరనిమిషం ....క్షణం ......ఉండరూ ?. ఉండరూ ?.........దిక్కుమాలిన బస్సు, ఇదెక్కడ వచ్చిం దమ్మా మమ్మల్ని విడతియ్యడానికీ ?........."

డయానిథస్

విశ్వనాథ సత్యనారాయణగారు ఎం. ఏ.

డయానిథస్ గ్రీసు యువకుడు. అతడు పూర్వకాలమునం దెప్పుడో బ్రదికియుండెను. అప్పుడు గ్రీసుదేశములో నున్నవా రందఱు దేవతలతో సమానులు. దేవతలు భూమిమీదికి వచ్చుట, మనుజులతోఁ బ్రసంగించుట, యుండుచుండెడిది. ఆకాల మెటువంటిదో కాని యార్య్యనూయాదిగుణములు కూడ దేవతలవలె వచ్చి మనుష్యులతోఁ బ్రసంగించుచుండెడివి.



డయానిథస్ మిక్కిలి యందగాఁడు అట్టి ముఖలక్షణములు గాని శరీరావయవములుగాని కలిగినవాఁ డిప్పు డుండినచో నతనిని మన మందగాఁ డని యన ము. కాని యాదినము లలో నాదేశములో నతి డందగాఁడు. అతఁడు బక్కపలుచగాఁ బొడుగుగానుండెడివాడు, అతని శరీరము మిక్కిలి సన్నన. అతఁడు గాలిలో నూగులాడుచు నడచును. అతనికి రంగులు గల గుడ్డ లన్నచో నెక్కువ యిష్టము. అతఁడు లేజాన కొక్క రంగు గల ధోవతియు నుత్తరీయమును ధరించును.

అతని సౌందర్యముయొక్క ప్రశస్తి నాల్గుదెసలందు వ్యాపించెను. దేవతా స్త్రీ లందఱు వచ్చి యతనిని జూచి మోహించెడువారు. అతడు పుష్పసుకుమారుఁడు. తుమ్మెదలు వచ్చి యతని శరీరావయవము లపై వ్రాలి తేనియ కనిపించక యెగిరిపోవుచుండెడివి. అతనికిఁ గ్రమక్రమముగా దాను గొప్ప సౌందర్యవంతుడ నని తెలియవచ్చెను. యౌవనారంభసమయమునుండి, వాని సౌందర్యము మిసమిసలాడెను. అతని నాసిక తుద చక్కని సన్నని దిమ్మకట్టి నాసారంధ్రములు కొంచెముగా నుబికి ముక్కు పొడుగై సొగసు లొలికెను.

చెవులు నిక్క బంగరు ప్రమిదలవలె నయ్యెను.

వాని కన్నులు మానులు పెట్టి పొడిచినట్లు చూడఁబాగెను. అతని కనుగ్రుడ్డులో నల్లపాప తుమ్మెదలకుఁ బ్రేమావిషయమును బ్రాలపోవుటానికి నతని హస్తలాఘవ బాధాజనకమును నైనది.

అతని పెదవి లేత యొజ్జ కాంతి పరిజిమ్మి దినదినము క్రొత్తది క్రొత్తదియా యనిపించుచుండెను.

అతని చుబుకము పొట్టిదై మొద్దుగా నడుమున కొద్దిగాఁ జీలినట్లు వాని మొగమునకు క్రొత్త శోభ తెచ్చెడిది.

యౌవనాంకురములో నతనికి మీసములు వచ్చెను. అతని యొజ్జని మొగముమీద నల్లని మీసములు తుమ్మెద రెక్కలవలె ప్రకాశించెను.

శరత్కాలపు నదివలె నతని మనస్సుకూడ స్వచ్ఛమై యా స్వచ్ఛత యంతయు నతని పంచేంద్రియములయందు వ్యాపించెను.

అతని సౌందర్యమును గ్రీసుదేవతలు చూడలేకపోయిరి. వాయు విధులు పట్టలేకపోయినవి.

అతిఁ డితరు లైన గ్రీసుదేశపు సౌందర్యవతులగూర్చి వినెను. ఒకడు నార్సిసను. నార్సిస నేయందకత్తెను (Narcissus) ప్రేమించలేదు. ఆయందకత్తెల నతఁ డందకత్తెలుగానే భావించలే దట. డయానిథస్సున కీసంగతి తెలిసెను. డయానిథసునకుఁ జాలమంది స్త్రీ లందకత్తెలుగాఁ గనిపించిరి. నార్సిసను డయానిథసు వంకగాఁ డనలే దట. అందుచేత నితని కతనిమీదఁ గోపమువచ్చినది. అందకత్తెల సంగతియే తెలియనప్పు డందగాఁ డెట్లగునని డయానిథస్సు నార్సిససును దిరస్కరించెను. వారిరువురకును సౌందర్యాభిమానమునఁ జేసి యొకరి నొకరు మాడని విరోధము కలిగెను.

మఱియొకఁడు ఎండిమియాను. అతనిని చంద్రమండలాధిదేవతయైన స్త్రీమూర్తి ప్రేమించిన దఁట. అతఁ డొకరేయి నిదురించుచుండ నా చంద్రతేజోదేవత వచ్చి వానిని ముద్దిడుకొన్న దఁట. డయానిథసు సర్వజగత్సృష్టిలో నున్న శైత్యస్వచ్ఛతలకు నిధానమైన యాచంద్రజ్యోతిరంగనను దాను ప్రేమించెను. స్త్రీసంస్థానమైన యా చంద్రతేజశ్శరీరము ఎండిమియానును ముద్దుపెట్టుకొన్న దఁట. డయానిథసునకు ఎండిమియానుమీద గోపము కలిగెను.

డయానిథసు బహుదేవతాస్త్రీలను గామించెను. సౌందర్యముయొక్క యథార్థస్వరూప మెఱుఁగనివా రతనిని ప్రేమించలే దని యతని విశ్వాసము.

మెఱుగు పెట్టిన వెండిబిళ్లలతో డయానిథసు తన మొగము చూచుకొనును. ఆహా! అది యెంత తీర్చిన నాసిక! అల్లుకొనిన తీగవలె నా చెవు లెంత యందముగా నున్నవి! అవి కన్నులా! సూర్యతేజస్సున కభిముఖముగా నున్న ట్లున్నవి. అది పెదవి. సర్వకామినీ భోగయోగ్య మైన బాలారుణచ్ఛవిభాసమానమగు మున్నది. ఆచిన్నిగడ్డము! దానితోఁ బ్రియామూర్ధభాగమున నదిమినచో నది పులకరింపుల కవధి. అతని మీసము లతనికే యచ్చెరువు కల్పించినవి. చమరీమృగము తోఁకకన్న నిగనిగలాడి, గాఢకాదంబినీ మాలచ్ఛవికిఁ గేళిస్థానమై తుమ్మెద ఱెక్కలకుఁ జక్కనలు దిద్ది నివళ్ళు వాప్రులై వాని సొగసు పట్టరాకపోయినది. ఈసౌందర్యము ముందు నార్సిససుని సౌందర్యమా? ఎండిమియాను సౌందర్యమా? చీచీ! లోకము మిథ్యాప్రవాదము. నార్సిసను రాజకుమారుఁడు. అందుచేత లోకము వానిని బొగడుచున్నది. ఎండిమి

యాను తల్లి దేవత. అందుచేతఁ జంద్రజ్యోతి వానిని ప్రేమించినది. అంతియకాని వారి యొకల సౌందర్య మున్నది లేదు.

ఒకనాఁడు డయాన్థసు తన చెలికానితో మాటాడుచుండెను. అతని ముందు డయాన్థసు తన సౌందర్య శత్రువులను నిందించుచుండెను. "నీవు నార్సిససును గాని, యెండిమియానును (Endymion) గాని యెన్నడు చూచలేదు కదా! వారందగాండ్రు కారని నీకెట్లు తెలియును?" అని మిత్రు డడిగెను. డయాన్థసున కీప్రశ్నతో కోపము వచ్చెను. అనాటితో వారి చెలిమి యంత మైనది.

౨

డయాన్థసు కడుపు మండిపోఁదొడఁగినది. తాను ప్రేమించిన యాదేవతా స్త్రీయుఁ దన్నుఁ దిరిగి ప్రేమించలేదు. లోకమునందలి స్త్రీ లందఱు వానిది దేవతా సౌందర్య మని మెచ్చుకొనిరి కాని ప్రేమింపరు. అతని చెవులయందు నిత్యముగా నతని శత్రువుల గుణస్తుతులే పడుచుండెను అతఁ డీహృదయములోని బాధకుఁ దాళుకొనలేక పోయెను. అతని పంచేంద్రియములు నతని మనస్సును నట్టుడికిన ట్లుడికిపోయెను.

డయాన్థసు జనపదములయందు దోస్తుకొనలేక పోయెను. ఇది కలుకుఁ దా నందగాఁ డనుకొనిన లోకము తన్నుఁ జూచి వెక్కిరించుచున్న దని యతఁ డూహించెను. వారి నతఁడు సర్వదా నిందించెను. అందఱతోఁ బగపెట్టుకొనెను. దీనిమూలమున నతనికి జనపదవాసము మిక్కిలి కష్ట మయ్యెను. అతని వేడిపించుటకుఁ జాలమంది మనసులో నతఁ డందగాఁ డని యనుకొనుచుఁ గూడ ఛీ, ఛీ యతి డేమి యందగాఁ డన నారంభించిరి. తన గుణముచేతఁ దెచ్చుకొన్న యీవిరోధము నతఁడు తన గుణమునకుఁ గాక లోకము యొక్క బుద్ధిమాంద్యమున కంటగట్టెను. ఇట్లు లోకమునకు నతనికిఁ జెడిపోయినది.

ఒకనాఁటి ప్రొద్దున నతఁడు తా నడవులకుఁ బోయినచో నీ బాధ తగ్గు నని తలచెను. పోవుచుండగా నాతని యెదుట నొక స్త్రీ నిలఁబడెను.

ఆమె యీర్ష్యాధిదేవత. ఆమె కన్నులరంగు ఆకుపచ్చన. (Green eyed jealousy) ఆమె యతని నడవులలోనికిఁ బోనీ దన్నది. తా నతనిని రక్షించెద నన్నది. ఆమె నతఁడు వెంటఁబెట్టుకొని తన యింటికిఁ బోయెను.

డయాన్థసునకు నామెమీదఁ బ్రేమ లేదు. కాని తన్నెవ్వరుఁ బ్రేమించలేరు. ఎవ్వతయో యొక్కతె తన్నుఁ బ్రేమించినందు కతఁడు సంతోషించెను. తాను ప్రేమించవలయు ననుకొన్న కీర్తి మొదలైన దేవతలు తన్నుఁ బ్రేమించకపోయి రన్న విచారము వాని హృదయములో నణగిపోయెను. అది యతని మెంగములో నొత్తుకొని వచ్చెను. ఈ నిగూఢదుఃఖ మీర్ష్యాదేవి పొందిన యలుపఖ్ఖుఃఖము వాని మొంగమునఁ గలసి, వాని మొగ మొక వికారము పొందెను. భిన్నగుణములు కల వస్తువుల కలయిక వికృతిహేతువు కదా!

ఈర్ష్యను గ్రీకులు దేవత యన్నను నామెను గౌరవించలేదు. డయాన్థసు లోకమును జ్ఞానహీన మని నిందించి యా యీర్ష్యాదేవత, యందఱు దేవతలకన్న గొప్పది యని వాదించెను. ఆమె యాకుపచ్చని కన్నులు చూచి లోకము భయపడెను. ఆమెను జూచి పసిరిక పామును జూచి లోకము కలఁతపొందెను. కాని డయాన్థసు నామెను కౌగిలించుకొని యామె కన్నులలోనుండి యామె హృదయము దాకఁ జూచెను

క్రమక్రమముగా నామె సంయోగమువలన డయాన్థసులో మార్పు కలిగెను. ఈర్ష్యాధిదేవత మొగ మతని మొగముతోఁ గలసినప్పు డెల్ల నతని ముఖావయవములు మార్పుఁ జెందెను. అతని ముక్కున కూదారంగు వచ్చెను. ఆ ముక్కు చివర తేలి, యది యెఱ్ఱవాగు పసుపుగా మారెను. చివర తుచ్చని సన్నని దిమ్మవలె నయ్యెను.

అతని చెవులు తీగవలె నల్లుకొన్నది, చివళ్లు పెరిగి సీతిప్రబ్బలి వలె నయ్యెను.

అతఁడు లోకమువంకఁ జూచుట మానివేసి నిత్యము మార్యమండలము వంక నే చూడ నారంభించెను అతని కన్నులలోఁ దెల్లగ్రుడ్లు నారింజరంగుగాఁ దిరిగెను. నల్లగ్రుడ్లు ఎఱుపురంగు కలిపిన పసుపురంగు తిరిగెను. ఆ కన్ను లంతకంతకుఁ బెద్దవై ప్రొద్దుపొడుపుపూలవలెఁ గనిపించెను.

అతని పెదవి లేతయెఱుపు మానలేదు. కాని దానిమీద తెల్లని బొట్లవలెఁ జిన్నిచిన్ని పొచ్చలు కలిగెను.

అతని చుబుక మాకు పచ్చరంగుగా మారెను. చివర ముద్దగానున్నభాగము గట్టిపడి దిమ్మకట్టెను.

వాని మీసములు నారింజరంగు ప్రబలించుకొనెను. చిట్టచివళ్లు నల్లగానే యుండెను.

ఈ మార్పు లోకము గ్రహించెను. దినదిన మతఁడు మునుపటికన్న యందగాఁ డగుచుండె నని లోకము గ్రహించినది. అతఁడు లోకాతిశాయి సౌందర్యవంతుఁ డని నిస్సంశయముగాఁ దేలినది. లోకమునం దెల్ల జనులకు నతని వంకఁ జూచుట, యతనిని పొగడుట. జన్మచంతార్థము చేసికొనుట యనిపించినది. కాని యెవ్వరు నట్లు చేయలేదు.

కాలము గడచినది. ఈర్ష్యాదేవత పరమరాక్షసి. ఆమె యొడలి నిండ నెత్తురులేదు. విష మున్నది. కొంతకాల మామె సంయోగము చేసినచోఁ బురుషులు చనిపోదురు. ఆమె యొడలిలోని విషము మనుజాల యొడళ్లలోనికిఁ బ్రవహించి, వారు క్రమముగా క్షీణించి నశించిపోదురు.

డయాన్థసు సౌందర్య మంతయు నసలే దేవతాసౌందర్యము. ఈదేవతాసంయోగముచేత నతని శరీరరేఖలే కాక యతని శరీరములోని రక్తబిందువులు కూడ నస్థిచయముకూడ, సిరలుకూడ, మాంసముకూడ నాకానాక దివ్యత్వమును సంపాదించుకొన్నవి. ఆదివ్యత్వము పెరిగినకొలంది నతనిలోని మానవత్వము క్షీణింపజొచ్చెను.

ఆనాటి యతని మానస మొక విచిత్రస్థితి బొందినది. అమానసము నంటియున్న యైదింద్రియములు చిత్రముగా మారెను.

నేత్రములు పసుపుపచ్చదనము పొందినను నతని చూపు లాకుపచ్చరంగుగా నుండెను. ఈర్ష్యాదేవత తన ముద్ర ఘటిల్లెనని సంతసించెను.

నాసిక యూదారంగుగా మన్నను జిట్టచివర నాకుపచ్చ దిమ్మ కట్టెను.

చెవులు నీటిప్రబ్బలివలె నీలపురంగుగా మారినను నొక విధ మైన యాకుపచ్చని రంగు వానియంతట నావరించి యుండెను.

అతని నాలుక యాకుపచ్చని రంగు పొందెను. అతఁడు సామాన్యముగ నోరు తెఱువడు. ఈర్ష్యాదేవతారహస్సంగమవేళ నీర్ష్య యతని పెదవి ముద్దాడి నోరిలో నోరు పెట్టి తన దంతములచేత నతని జిహ్వాగ్రమును గొఱికి యతఁడు కొంచెము బాధపడగా నొచ్చుకొని ఒకిమారి నాలుక చాపించి చూచెను. అతని ప్రాణములోఁ దాను స్థిరపడినందుకు మిక్కిలి సంతోషించెను.

అతని శరీర మంతయు నాకుపచ్చని రంగు తిరిగెను.

౩

ఒకనాటి ప్రొద్దున డయాన్థసు ఈర్ష్యతోఁ పోట్లాడెను. "ఛీ-ఛీ! నీమూలమున నేను చెడిపోతిని. మాబంధువు లందఱకు దూర మైతిని. నేను మానవుఁడను. మానవలోకమునకు నే నెడమై పోతిని. నీ వేగడియ నాయొద్దకి వచ్చితివో యాగడియకన్న బొసవు గడియ లేదు. నీవు దేవతవు. నీకుఁ గనిపించుచున్న యీశరీరము నిజ మైనది కాదు. నీ వీ శరీరమును లీలగా గ్రహించితివి. నీతో సంపర్కము చేసి నేను మానిసిగా నుండుట మానివేసి యొక భావముగాఁ దయారైతిని. నన్ను నావారు మెచ్చుకొనుట లేదు."అనెను.

ఈర్ష్య యతని వంక నిదానించి చూచెను. తా నిన్నాళ్లతనితోఁ గాపురము చేసినను ప్రధాన మైన యతని మనస్సు వికారము పొందలేదు. అతని యాత్మ మార్పు పొందలేదు. అది దుంపజాతి. అతని పంచేంద్రియములు, మనస్సును దన సంపర్కముచేత మారినను వాని యందు మార్పు పొందని యాత్మలక్షణ మైన యొక తెల్లన భాసించుచునే యుండెను.

ఈర్ష్య తన యధికారపు హద్దు తెలిసికొని లేచిపోయెను.

ఈర్ష్య లేచిపోయిన సంగతి డయాన్థసు లోకమునకు దెలియ జెప్పలేదు. అతనికి లోకముమీద నొక విధ మైన కోపము వచ్చినది. ఈర్ష్య తనయింట నున్నంతమాత్రమున దనతోఁ బుట్టిన మానవజాతి తన్నింత తిరస్కరించవలయునా? యని వారివంకఁ జూడలేదు. ఈర్ష్య తాత్కాలికముగ లేచిపోయిన దనియో, యతని యింటిలోననే యున్న దనియో లోకము తలంచి యతనివంకఁ జూడలేదు.

డయాన్థసునకు మనసు తిరిగెను. అతని సౌందర్యము భూలోకమున కలంకారప్రాయ మైనది. తానింతటి సౌందర్యము కలవాఁడై లోకమునకు మే లేమి చేసెను? లోకము తన్ను దిరస్కరించినమాట నిజమే. తాను వారి కేల యుపయోగపడరాదు? తన పేరు మీఁద మహాసుందర మైన యొక శాఖను మానవజాతిలో సృష్టింపలేదు. తన సృష్టి యిట్లు వృథా యైపోయెను. ఈదిగులులో నతఁడు కొంత చివికి యొకనాఁటి సాయంకాలమున ప్రాణము చల్ల నగుట కొక పరస్త్రీరమునఁ జేరెను. అందుఁ గూర్చున్నవాడు కూర్చున్నట్లు క్రుంగి పోయెను.

౪

చాలకాలము గడచెను. అతని శరీరమును మృగములు, పక్షులు, పురుగు లేమియును ముట్టలేదు. హారతికర్పూరము వలె నది హరించి పోయెను. అతని శరీర మొకచోట, శిర సొకచోటఁ బడెను.

డయాన్థస్ :—అతని ముఖావయవములనుండియు, నతని శరీరమునుండియు నతని యింద్రియములనుండియుఁ జక్కని పూలమొక్కలు పుట్టెను. అతని పేరులో నెనిమిది యక్కరము లుండెను. ఒక్కొక్క యక్షరమున కొక్కొక్క మొక్కగా బయలుదేరి యతని సౌందర్యమును లోకముచేత నొప్పించెను. అతని శరీరము పడిన చోట నతని పేరుతోడనే యొక పూమొక్క మొలిచెను. అతని శరీరమువలె నదికూడ నొక పెడ్డైన గరికవలె నున్నది.

అతఁడు రంగుగల దుస్తులు ధరించిన ట్లామొక్క రకరకాల రంగులఁ బూచును.

ఇపోమియా :—అతని చెవులు పడినచోట ఇపోమియా యను పూలమొక్క మొలచెను. దాని పూవులు నీలిగరిటలవలె నుండెను. అవి నీటిప్రబ్బలిపూల వంటివి.

ఎమోరిలిస్ :—అతని పంచేంద్రియములును నతని మనస్సును గలసి దాని యాకులుగా, నతని యాత్మ దుంపగా, నీ పేరుగల దుంపజాతి మొక్క పుట్టెను. దాని కాఱు రేకు లుండును. ఇవియే యతని పంచేంద్రియములు, మనస్సును. అతని యుడికిపోయిన యెదవలె దుంప యెఱ్ఱగా నుండి యాఱురేకులు నీర్ష్యచేత నాకుపచ్చనై పశ్చాత్తాపమువలన గలిగిన తెల్లదనముఁ చారవలెఁ బ్రతిరేకులో నుండును.

నెస్టూరియమ్ :—అతని మీసాలు మొదటి నారింజరంగు, చివరి నల్లదనము, నీ పూవుమొక్క పూవులవలె భాసించెను. ఈ మొక్క బంగారు రంగు పూలు పూచును. దాని రేకలు తుమ్మెదరెక్కలవలె నుండును.

లెబిరోక్ష్ :—ఇది యతని చుబుకము. ఇది యతని గడ్డమువలె పొట్టి మొక్క. క్షుద్రపూలు పూచును. ఏటేట నది తొందరగాఁ

బూచునది తెలుసుకొని వచ్చిన యతని గడ్డపు సొగసు దానిలోఁ గనిపించును.

హెలియోట్రోప్ :—ఇది యతని నాసిక. పూవు ఊదావర్ణంగు. పూవులో నెఱ్ఱవాగు పసపురంగు కూడఁ గలదు. లోపలి దిమ్మలు పచ్చని సన్ననివి.

ఆర్సీనియా :—అతని నేత్రము లీ మొక్కగా జన్మించెను. ఈ మొక్క క్రమక్రమముగా మన దేశమునకు గూడ వచ్చి, దీనిని, మనము ప్రొద్దుపొడ్డుపు పూలమొక్క యందుము. అదెంత ప్రాకియున్నప్పుడు నిత్యము సూర్యుని నే గమనించుచుండుటచేత దాని పూలెప్పుడును సూర్యునివంక గనుగొనుచుండును. అతని లోతుకన్నులను సూచించుట కొమొక్క పొట్టిదిగా నుండెను. ఆ కన్నుల వోలె పూలు, నారింజరంగు, నల్లగ చక్కనిఉల నెఱుపు రంగు పేరు నాయెఱుపు పూవులోన గనపడుచుమనే యుండును.

సిపోనేరియా నక్సాలియా :—ఇది యతని పెదవి. ఇది ప్రతియేటఁ జచ్చిపోవును. మరలఁ బుట్టును. ఇది కష్టము చేయఁ బెంచదగిన మొక్క. (Hardy Annual) ఈ మొక్క పూవురంగు అతని పెదవివలెనే తెలతెలుపు. ఈర్ష్యాదేవి దంతములు నాకొకగాఁ బుట్టిన నెత్తురుబొట్టుచిన్నిచిన్ని యెఱ్ఱని బొట్టుగా నాపూవు మీద నిప్పటికిని గన్పించుచునే యుండును. సౌందర్యవతులైన పలుకామినీభోగయోగ్య మగు నది యని కొంబోలతని పెదవి నుండి పుట్టిన యీ మొక్కపూవును ప్యారిసునగరములో స్త్రీలు మిక్కిలి గా వాడుదురు. వారికి దీనిపూవులన్నచో మిక్కిలి యిష్టమట.

ఆనాఁడు చనిపోయిన తరువాత లోక మంతయు నతనిని గురించి పొగడెను. ఈర్ష్యాహతబుద్ధి యైనను నాత్మలో సత్పురుషుఁడైన యతఁడు లోకమున కీ విధముగా నుపకరించెను.

ఇప్పటికిని పియాన్ఫసు పూవుమొక్క యున్నచోట తోటమాలీ తెలఁడో పురుషునితో మాట్లాడుచున్నట్లు, నొకని కెదురుగా నిలుచున్నట్లూహించును రట.

పర్యాలోచనము

భావరాజు వేంకటకృష్ణరావుగారు బి. ఏ. బి. ఎల్.

ముందుముందుకు మునిగిపోతూ ఉన్న ఆంధ్రుడు, ఒకసారి వెనుకకు తిరిగి చూస్తే బాగుండును! కాని వెనుకకు తిరిగి చూచేసరికి ఆంధ్రునకు అపరిమితమైన దుర్భిక్షమౌను !

ఇరువైయిదేండ్లనుండి ఆంధ్రులు సాకారముగా ఆంధ్రోద్యమము సాగిస్తూ ఉన్నారు. ఆ ఉద్యమమునకు ఫలితము ఇంకా కనుపించకున్నది. ఒకటి చిన్న సంస్థయును ఇంకొకటి పెద్ద సంస్థయు గల ఒకే జోడు కుదిరిన యెడ్లను గట్టి త్రోలుటను గుడ్డిగానున్న దిట్టపుమనుష్యుడు ఆ బండి నడిపి ఎలాగున సాగుతుందో ఆ విధముగా నడుస్తూ ఉన్నది ఆంధ్రుల ఉద్యమము. ఎందుకీలాగున నిల్లు దమలుచున్న ట్లున్నదో యీ ఉద్యమము అని, విచారణచేసి, కారణం చూపించి దిద్దగల ధీశాలి యింతవఱకూ కనబడలేదు.

జాతీయాభిమానము, దేశభక్తి, కలిగినవాడు ఆంధ్రుడు నిద్రపోతూ ఉన్న కోడెత్రాచువలె ఉండినాడు. జాతీయావేశం కలిగినపుడు తన పూర్వస్థితి స్వప్నప్రాయంగా గోచరించింది. ఒకటిన్నర శతాబ్దములో తన పూర్వస్థితి యేవిధంగా మారిపోయినదో తలచుకుని నిర్వేదమును పొందినాడు. విజయనగరసామ్రాజ్యవైభవము తలక్రిందులైపోయినా, కొంత అధికారమును నామరూపాలతో పెనుగొండలోను, తరువాత చంద్రగిరిలోను, తిరిగి తల యెత్తజేసినాడు. కాని, ఆ నాటికి సామ్రాజ్యం పూర్తిగా బలక్షీణ మయిపోయింది. పోనియ్యండి, తంజాపుర, మధురరాజ్యములు వెలిగిన వంటే, ఆ దివ్యమైన వెలుగు మిణుగురువలె కౌరవుబ్బులవంటి అంతఃకలహములలో అంతరించిపోయింది. ఆంగ్లేయులు వచ్చి పూర్వాంధ్రదేశములో వర్తకం సాగించినప్పుడు మళ్లీ యీ ప్రాంతమును ఐశ్వర్యలక్ష్మికి లీలామందిరము చేయుదల గలిగినట్లు తలచితే, ఒకనాడు వారు క్రమాంతంగా సర్వస్వమూ హరించుకుని చెన్నపట్నం వెళ్లిపోయినందువల్ల ఆ ఆశ అడియాశ అయినది. ఆంధ్రుని కంగారుతో, సర్వస్వమూ నాశనమైనది. జన్మభూమి, ఉన్న కోట్లు, కొలాది అన్నీ విడిచిపెట్టుకొని పరరాజ్యంలో ప్రవేశించి మొదటినుంచి అంతా పునఃసృష్టి చేయవలసివచ్చింది. ఆంధ్రప్రజానీకి కంగారుతో, వెన్నెముక విరిగిపోయినది. అంతటితో నేలపై చిందిన పాదరసమునలె ఆంధ్రజాతి చెదిరి పూర్తిగా క్షీణించిపోయినది.

ఇట్టి అవస్థలో మునిగిన ఆంధ్రజాతికి మూర్ఛవచ్చినట్లయ్యెను. ఆ మత్తు నుండి మేలుకొనునట్లు అతనిని వంగదేశీయుల జాతీయోద్యమము మేలుకొలుపులు పాడినది. ఆంధ్రుడు కన్నులు విప్పి చూచి అపస్మారమున కూలినాడు. ఆయావేశమున కన్నులు విప్పి కలయ చూచి త్రాచుపామువలె సాగి బుసకొట్టినాడు. అతని యావేశము, సంరంభము యిరుప్రక్కల ప్రాంతాలవారికి భీతి, ఆశ్చర్యము కూడా కలిగించినవి. ఆ రోజులలో ఆ ఆవేశమును మత్తెక్కించినట్లు విజృంభింపజేసినది ఆంధ్రుల చరిత్ర. అత డద్దానిని చదివి, క్రొత్తగా కలిగిన ఆత్మవికాసముతో ఆవేశంతో జాతీయాభిమానంతో శంఖం పూరించి కార్యరంగమునకు తొల్లిటివీరులరీతిని ఉఱికినాడు. అప్పుడు ఆంధ్రజాతియం దుద్భవించిన నూతన ఉత్సాహశక్తులను ఆంధ్రుడు పూర్తిగా తెలుసుకోలేకపోయినాడు. వర్షం కురిసిన వెంటనే పొంగి పొరలి ప్రవహించే కొండవాగులాగున, ఆంధ్రుడు ఉత్సాహంతో

గ్రుక్కిళ్లు మింగినాడు. ఏటి ప్రవాహమునకు ఆనకట్ట కట్టి నీటిని కాలువలకు, పాయలకు, మళ్లకు మళ్లించి పంటలు పండించే పూర్వపు శక్తి ఆంధ్రునికి ఆనాడు కలుగలేదు. దానికి కారణము అపస్మారములో నున్న ఆంధ్రజాతికి సంపూర్ణమైన ఆత్మవికాసమును అప్పుడు తెలిసిన ఆంధ్రుల చరిత్ర కలిగించలేదు. సంపూర్ణమైన ఆత్మవికాసమును కలిగించగల ఆంధ్రదేశచరిత్ర ఆంధ్రులచరిత్ర నేటికిని మరి యొకటి వెలువడలేదు.

ఆంధ్రులచరిత్ర సమగ్రంగా ఇంతవరకు ఒక్క విద్యాధికుడైన ఆంధ్రుడూ వ్రాయక పోవడం ఆంధ్రజాతి దురదృష్ట మనవలయును. నిజాంరాష్ట్రంలో ఉన్న ఆంధ్రులకు కాకతీయాంధ్రసామ్రాజ్య చారిత్రము కన్నులు విప్పారజేసినది. ఓరుగల్లు దుర్గము, హనుమకొండ రామప్పదేవాలయాదులు చూచుకొన్నప్పుడు ఆ కాకతీయ ప్రభువుల నాటి యాంధ్రుల ఔన్నత్యము దివ్యమోహనమైన రూపమున బొమ్మ కట్టినట్లు వారికి సాక్షాత్కారమైనది. చాళుక్యుల చరిత్ర రెడ్డిరాజుల వైభవము చదివి తెలుసుకొన్ననాడు కొండవీడు, కొండపల్లి, బెజవాడ, రాజమహేంద్రవరము, దాక్షారామము, సింహాచలము మొదలయిన వాటిని చూచినపుడు, పూర్వాంధ్రసీమవారలకు ఉత్సాహం పొంగి పొరలిపోయింది. కాని రాయలసీమచరిత్ర ఎవరికి సరిగా తెలియదు. ఆంధ్రులచరిత్రయందు అది యేమీ కనబడదు. అది ఆంధ్రజాతి యొక్క దౌర్భాగ్యము. అది నిజముగా ఆంధ్రుడు దుఃఖపడవలసిన విషయము. ఒక్కడే ఆంధ్రుడు ఒక్కడే ఆంధ్రుడు ఒక్కరే— కాదు—దక్షిణమున కన్యాకుమారి వఱకూ వ్యాపించి వలసపోయిన ఆంధ్రులు నాయకులు, కృష్ణాగోదావరీమహానదుల ప్రాంతములనుండి వలసపోయి, విక్రమించి, జయించి, ఆక్రమించుకున్నవారు నాయకవారే! అని చరిత్రకారుడు చాటి చెప్పలేకపోయినాడు. విజయనగర సామ్రాజ్యస్థాపనాచార్యుడు ఆంధ్రుడు అను గర్వసంరంభమును గలిగించి, దోహదము చేయగలిగినవాడు లేకపోయినాడు. మీదు మిక్కిలి కలిగిన యాగర్వసంరంభమునకు అడ్డుతగులుటకు వింతపరిస్థితులు తటస్థమయినవి. ఆంధ్రకవితకు విద్యానగరవీధులందు పెండ్లి పందిళ్లు కప్పించిన ఆంధ్రభోజుడు, ఆంధ్రకవితాపితామహుని మను చరిత్రం అందుకొనువేళ పురమేగ బంగరుపల్లకిని తన చేత యెత్తిన సార్వభౌముడు, శ్రీకృష్ణదేవరాయమహారాయలు, ఆంధ్రుల యత్యున్నతస్థితికి కారణభూతుడై యవతరించిన మూరురాయరగండడు, ఆంధ్రుడగునా కాదా యను కళంక ఈనాడు కలిగినది. రాయలసీమవారికి కాలూనుటకుకూడ అవకాశము లేకపోయినది. బమ్మెర పోతరాజువంటి ఒక మహాకవిని ఓరుగంటిసీమవారు మానాటి వాడని లాగుకొనిపోతూఉంటే నిర్విణ్ణుడై, ఈర్ష్యతో, రాయలసీమనాటి ఆంధ్రుడు ఊరక చూస్తూ గ్రుక్కిళ్లు మింగినాడు. కాని వారికి ఆంధ్ర చరిత్రకారుడొకడయినా, ఆంధ్రకవితాపితామహుడైన అల్లసాని పెద్దన, రామరాజభూషణుడైన భట్టుమూర్తి, అయ్యలరాజు రామభద్రుడు, తెనాలి రామకృష్ణుడు, పింగళి సూరన, అనంతామాత్యుడు, ఆంధ్రచరిత్ర [illegible] కృష్ణరాయ [illegible] అరా యలసీమయందు వెలసిన మహాకవులని, ఉత్సాహం కలిగించి, ఈర్ష్యను చంపి, ఆంధ్రత్వము వ్రేళ్లుబారి విజృంభించేటట్లు చేయలేకపోయినాడు. చిత్తూరిమండలమువాడు కాళహస్తీశ్వరస్తవ్యుడు స్తుత్యుడైన ధూర్జటి కవిశేఖరుడని వారికి సంతోషము గూర్పలేకపోయినాడు. తాళ్లపాక చిన్నయ్యగారు, నారాయణతీర్థులు రఘునాథభూపాలుడు, వరదాంబిక రామభద్రాంబ, మధురవాణి, త్యాగరాజు మొదలయిన జగత్ప్రసిద్ధులయినవా రందరూ ఆంధ్రుల సంతతివారలే యని గర్వము గలిగింపలేకపోయినాడు. ఆంధ్రచరిత్రకారుడు చిరకాలు "దేశగర్వము దీప్తిచెందగ దేశచరితము తేజరిల్లగ చేయజాలిన ధీరపురుషుల తెలిసికొనరా! తమ్ముడా!" అని, అనిపించలేక పోయినాడు.

ఇంతవరకు వెలిసిన ఆంధ్రుల చరిత్రల వల్ల దేశమునకు ఎంత ఉపకారం జరిగినదో అంతకంటె ఎక్కువ అపకారం జరిగినది. పూర్వము ఆంధ్రజాతియొక్క విభవమునకు బ్రాహ్మణులు మొదలుకొని గల అష్టాదశవర్ణములవారును సమానముగా తోడ్పడియుండినా రన్న సంగతి ఎవరును తెలుపలేకపోయినారు. అన్నివర్ణముల వారును సమానగౌరవప్రతిష్ఠలతో ఆంధ్రమాత కళ్యాణపరంపరలకు తోడ్పడిన ధీరులే. ఆంధ్రుల పూర్వపు ఔన్నత్యము, ఆనాటి వైభవము, సంపదను అన్నివర్ణములవారును సమానముగా కలత లేకుండగ, పాలుపొంగినట్లు పొంగిన సౌహార్ద్రముతో పంచుకొని గర్వముతో ననుభవించినారే! కాని ఆంధ్రులచరిత్ర వ్రాసినవారు, ఆంధ్రజాతియందు దురభిమానము, సంశయము, ఈర్ష్య మున్నగు విష క్రిములను ప్రవేశింపచేసినది. ఆంధ్రజాతియందున్న అన్నివర్ణముల వారికిని, అన్యోన్యమైత్రికి మారు, పరస్పరద్వేషమును రగులుకొల్పినది. ఆయావర్ణములవారికే గాదు, ఆయా సీమలయందున్నవారికి గూడ ఈ విషము వ్రాకినది. ఒకసీమవారియందు ఇంకొక సీమవారికి ఈర్ష్య, ద్వేషములు ప్రబలియున్నవి. దురభిమానము పెల్లుబికి పోయినది. జాతియాభ్యుదయమునకు తోడ్పడవలసిన దేశచరిత్ర అన్నివిధముల చేతను లెక్కకు మీరిన అనర్థములకు నాయనాయెను. రాయలసీమవారికి పూర్వాంధ్రసీమవారిపై నిష్ప్రయోజనమైన అసూయ, అనుమానమును గలవు. పూర్వాంధ్రసీమవారు రాయలసీమవారిపై నిష్కారణముగ సహప్రేమ, నిజామాంధ్రముపై చిన్నచూపు చూపుదురు; ఏమి దౌర్భాగ్యమిది? పాపము, రాయలసీమవారికంటె నిజామురాష్ట్రాంధ్రులకు అన్నివిధముల చేతను నిస్సహాయత. ఇన్ని కారణములవలన మాత్సర్యాది దుర్గుణములు ఆంధ్రులందు పెచ్చుపెరిగినవి. వీటితో పరస్పర అవిశ్వాసము, ద్వేషములు తలచూపి ప్రబలినవి. స్నేహము, ప్రేమ మొదలయినవి కూకటి వ్రేళ్లతో పెకలింపబడినవి. చివరకు జాతికి ఏకలక్ష్యము నశించి, ఐక్యభావము కుదరకుండపోయినది.

మహామహులని మనం అంతా అనుకుంటూ ఉన్న వీరేశలింగం, గురుజాడ అప్పారావుపంతులుగార్లు కూడా మన ఆంధ్రజాతిలో ఉన్న గుణాలను ప్రశంసించి, లోపాలను చెప్పుతో దిద్ది, మహాంధ

జాతిని ఉద్ధరించిన పుణ్యము కట్టుకొనలేకపోయినారు. ఒకరు న్యాం గ్యగా మనలను నిరసనచేస్తే, అందులకే మనం కుమిలి చావ సిద్ధమై యున్నప్పుడు రెండవ ఆయన నిర్దయతో "మనవాళ్లు వట్టి వెధవా యిలోయి" అని చిరస్థాయిగా ఉండిపోయేటట్టు ఢంకాకొట్టి నట్లుం చాటి చెప్పినాడు. ఈ దుస్థితికి ఆంధ్రుడనని గర్వపడే ప్రతి వాడూ దుఃఖపడవలసినదే ఇంతవఱకు, ఒక్కడు కూడా ఆంధ్రుని ఉద్దేశించి, "నీజాతి గర్వించగగినవిషయ మిది నీలో ఉన్న గొప్ప దన మిది నీ జాతియందు గల మహత్త్వ మిది. నీలో ఉన్న లోటు పాటులను నీవే తెలిసికొని, నీ పూర్వులవలెనే సవరించుకొనుము నీ పూర్వులు చనిన మంచిమార్గం చూచి అభ్యుదయమును పరంపర గా అనుభవించుము" అని హితవుగా, దూరదృష్టితో ఉపదేశించ గల ధీశాలి, ఆచార్యుడు, దక్షుడైన నాయకుడు, ఒకడూ లేకపో యినాడు

ఆంధ్రజాతిని ఉగ్గడించేది ఇది, ఆంధ్రజాతిలక్షణ లక్ష్యములను ప్రతిబింబింపజేసేది ఇది, అని వ్రేలుమడిచి చెప్పదగిన ఆంధ్రవాఙ్మ యం ఈ నాడు సృజింపబడలేదు నేటి ఆంధ్రవాఙ్మయంలో వ్రేలు మడచి చెప్పదగిన ఒక కావ్యం గాని, కథ గాని, నాటకం గాని నవల గాని వెల్వడలేదు పూర్వుల సంప్రదాయం అంటే నేటి ఆం ధ్రునికి అసహ్యం కలిగించుకోవడం పరిపాటి అయిపోయింది. "మన వాళ్లు వట్టి వెధవాయిలోయి" అని భావంతోనే సంపూర్ణంగా సం తృప్తిచెంది, ఆంధ్రులు స్తోత్రపాఠకులవలె ఆ బెంగాలీవాడి పంచ ను, ఈ మహారాష్ట్రుని పంచను వాఙ్మయభుక్తికొఱకు దైన్యముతో దేవులాడుచున్నారు. వీరిదాస్యం చాలక హిందీభాషపంచను చేర బోతున్నారు ఇంతవఱకు చేసిన దానికై సిగ్గుపడక పాశ్చాత్యులు నమిలి ఉమిసిన ఉచ్ఛిష్టవాఙ్మయమును అపూర్వయముగా ఏరుకుంటు న్నారు. ఏమి ఈ నైచ్యభావము అని మందలించడానికి పేరుపెట్టు కొని, బూరుగుచెట్టువలె పెరుగుచున్న ఆంధ్రసాహిత్యపరిషత్తుకు నోరు రాదు ఆంధ్రజాతి దురదృష్టవశముచేత కాబోలు ఆంధ్రునికి పూర్తి గా జాతీయవికాసము కలిగి నిజమైన దేశభక్తి కలగడానికి, ఇంత వఱకు ఏమీ సాధనసంపత్తి కనబడడం లేదు ఆంధ్రవాఙ్మయం అం టే ఏమో తెలియనివారు యీనాడు నూటికి తొంభైతొమ్మండుగు రున్నారు దేశచరిత్ర తెలియనివారు కూడా అంతే!

ఆంధ్రదేశం కొన్ని విషయాలలో చాలా ముందు అడుగ వేస్తు న్నదని సంతోషించనక్కర లేకుండా, ప్రతిదానిలోను పురోభి వృద్ధికి అడ్డుగా కలిగించే లోపం ఒకటి కనిపిస్తూనే ఉన్నది ఎంత అందరు ఉన్నా మాత్రం ఏమి ప్రయోజనము, అసలైన నిపుణతనం లేనప్పుడు? ఆ గధదేశస్థులు కూడా ఇపుడింతే! నేనన్న నాయకుడు— ఆంధ్రదేశమును ఒక్క మాటమీద ఐక్యభావముతో—ప్రతివిషయ ములోనూ నడిపించగల శక్తిగలవాడు లేడు

రాజకీయవ్యవహారములలో ఉండవలసిన కక్షలన్నీ ఆంధ్రదేశంలో నూ బయలుదేరినవి పులినిచూచి నక్క వాతలు పెట్టుకున్నట్టు ఆం ధ్రుడు తన కది లాభకర మువునో కాదో, అయితే ఎంతవఱకు దాని లాభం పొందడానికి వీలుంటుందో అన్న యోచన లేకుండా, ప్రతి యుద్యమాన్నీ అనుసరించి వాతలతో బయటబడి బాధపడతాడు. అప్పటికైనా స్వాభిమానం, గాయపడి చావసిద్ధమైయున్న కోడిపుం జులాగున తలయెత్తడంచేత తప్పు తెలుసుకొని నడచుకోవడం అలవా టు తప్పిపోయింది. ఆ విషయం అలావుంచినా రాజకీయకక్షలలో ఎవరియందూ కూడా జాతీయాభ్యుదయమునకు, తోడ్పడే లక్ష్యము లు కనపడవు. కాంగ్రెసునాయకులూ స్వార్థపరులే! జస్టిసునాయకు లూ స్వార్థపరులే ఈ నాడు, కొంచెం పలుకుబడి, అధికారమూ సంపాదించేటప్పటికి ప్రతివానికీ తన సొంతమేలుకోసం, తనవారి ఉపయోగం నిమిత్తం సర్వశక్తులు ధారపోయడం అలవాటు అయి పోయింది. అధికారం కోసం అవినీతివర్తనులై కానిపనులు చేయ డం పలుకుబడి సంపాదించినవాని కెల్లా పరిపాటి అయిపోయినది. కంచుకాగడా పెట్టి వెతకితే, నాయకు డనిపించుకుంటూ ఉన్న ప్రతివానికీ తాను నడిపిస్తు, అనుసరిస్తూ ఉన్న ఉద్యమము యొక్క పరిణామము దేశానికి, ఆంధ్రజాతికి ఉపయోగకరమయ్యేనా యన్న దూరదృష్టి యోచన లేదు.

ఈ స్వార్థపరత్వము ముందు పరస్పరద్వేషమునకు, పరస్పరము అసూయలకు, సంశయములకు మూలకందమైనది దీనివలన పూ ర్వాంధ్రసీమవారిపై పూర్తిగా రాయలసీమవారికి ఈర్ష్యా, ద్వేషములు జనించి తీగెలు సాగుచున్నవి ఈ తీగెలు విషపుష్పములు, పూచి, విష ఫలములను కాయక పూర్వము దేశాభిమాని యెవడైనా అవతరించి ఆ విషాంకురములకు తల త్రుంపివేయాలి. కాని అట్టి ప్రయత్నం ఇంకా ఎక్కడా తలయెత్తుట లేదు. ఇపుడు రానురాను రాయల సీమవారు పెంచుకొని పెద్దచేసుకొనుచున్న కలతలు, వారు ఆంధ్రు లై యుండీ వేరుపడిపోతాము అనడం చూచి నపుడు, తలచుకొన్న ప్పుడు, ఆంధ్రు డని గర్వపడేవానికీ భీతి, ఆ వేదన కలుగక మానవు.

పరిశీలిస్తే, నిజానికి ఆంధ్రజాతికి శక్తియుక్తియము సమానంగా ఉన్న వి అవి ఆంధ్రదేశము యొక్క నైసర్గిక స్వరూపమునందే కనబడుచు న్నవి మన ప్రతిపక్షులు కొందరు, మనలో యోచనలేని కొందరు దురభిప్రాయపడుతూ ఉన్నట్లు ఆంధ్రులు కేవలము ఒడలు తెలియని ఉత్సాహము ప్రకటించే వెఱ్ఱివారు మాత్రము కారు. కార్యముపట్ల, ఘనమైన శౌర్యము, పట్టుదల, నిర్వహణదక్షత అద్వితీయంగా చూప గలవారు ఆంధ్రులు! శివమెత్తినట్లు ఉత్సాహం కనబఱచేవా రయితే ఆంధ్రులు యీ పదిహేనుసంవత్సరాలనుండీ, కాంగ్రెసులోనూ, జస్టి సుపార్టీలోను పేరుప్రతిష్ఠలు సంపాదించి యుండకపోవుదురు.

ఆంధ్రజాతికి ఆత్మశక్తి కాసం పూర్తిగా కలగకపోవడంచేతను, ఆంధ్రుల శక్తియుక్తియము సరియైన శిక్షణలో నడిపింపబడకపోవుట చేతను, ఆంధ్రుల ప్రతిభ కట్టతెగిన నీటివలె ప్రవహించి వ్యర్థమై పోవుచున్నది. ఇప్పటి పరిస్థితులు మారిపోవలయును. దేశాభ్యుదయ మునకు తోడ్పడవలసిన శక్తిసాధనములు నిష్కారణముగా ఆంధ్రుల పట్ల అంతఃకలహములకు నాశపోస్తూ ఉన్న వని మాత్రం సంతా పం కలుగుతున్నది. కాబట్టి యిప్పటి పరిస్థితులు మారవలసియున్నవి.

కృష్ణాగోదావరీతుంగభద్రానదులు మూడును ఆంధ్రమాత సలంకరించు ముత్యాలకంఠమాల లని ప్రతి ఆంధ్రుడు గ్రహించవలెను. మూడును కలిసి ప్రకాశించిననాడే ఆంధ్రసీమ సౌందర్యరాశియై, తేజోమూర్తియై, నిరంతరము ఉత్సాహము ప్రోత్సహించు శక్తులు కలిగిస్తూ, ఆనందప్రదాయిని యైయుండగలదు. ఈమూడు మహానదులును ఆంధ్రుల శక్తిత్రయమునకు సాక్షీభూతములు. ఈమూడు మహానదులును ఆంధ్రజాతీయతను స్ఫురింపజేయు చిహ్నములు. వీనిని ఎగసన్నగిల్లినను, లోపించినను ఆంధ్రదేశమునకు మహాగ్రహము తప్పక వాటిల్లగలదు.

ఆంధ్రుడు ప్రతివాడు తనకు అన్నిటికంటె ఆంధ్రభూమి శ్రేయము ఎక్కువ శ్రేష్ఠతర మని భావించుకొనవలయును. ఆట్టి భాగ్యోదయకాలము ఆసన్నము చేయుటకై ఆంధ్రుడనుకొన్నవాడు ఆంధ్రసీమలో పుట్టినవాడు సర్వదా ఉద్యుక్తుడై యుండి సాధనమార్గములను అన్వేషిస్తూ ఉండవలెను—ఏయుద్యమం తలపెట్టినా యేకార్యం ఆచరించుటకు పూనుకున్నా ఐక్యభావము—మనయందు నాటుకొని పరిఢవిల్లేటట్లు మనము కృషిచేస్తూ ఉండవలెను. ఆంధ్రదేశంలో ఏమూల ఉన్న వ్యక్తికి ఆంధ్రుడన్నవాడు భేదభావము లేక దేశగౌరవము తెలుసుకొన్నప్పుడు పులకితుడు కావలయును. అన్ని లక్ష్యము లన్నీ కలుగకుండా ఉండవలెను. ఇప్పటికి రెండుమూడు శతాబ్దముల నుండి దైన్యమునకు పాల్పడుతూ ఉన్న ఆంధ్రజాతి, మళ్లీ ఎవిధంగా అభ్యుదయమును, ప్రశస్తిని పొందగలుగుతుందో యని తపస్సు ధారపోయవలయును. దానికి ఒకసారి వెనుకకు చూచి పరికించి పర్యాలోచనము చేయవలసి యున్నది. దానికి శీఘ్రముగ కలిగిన దేశాభిమానము అత్యవసరమైన సాధనసంపత్తి అయియున్నది.

'చరిత్రచతురానను'లకు సన్మానము

ప్రియసంపాదక మహాశయా,

చరిత్రచతురానను లు శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారిని సన్మానం చేయడంవిషయంలో తమ ప్రబుద్ధాంధ్ర చేస్తూఉన్న కృషి ప్రశంసనీయంగా ఉంది. వీరభద్రరావుగారు ఆంధ్రజాతికి చేసిన మహోపకారాన్ని ప్రబుద్ధాంధ్ర సెప్టెంబరు అక్టోబరు సంచికలలో తామూ ఇతర మహాశయులూ ప్రకటించిన వ్యాసాలూ, లేఖలూ వారు ప్రశంసిస్తూ ఉన్నవి. ఇంగ్లీషులోనూ, తెలుగులోనూ కొన్ని మొదటి సంపుటాలను ప్రకటించి ఉన్ననూ, దుర్భాలపరిస్థితులనూ అర్థాభావాలతో వారు కష్టపడుతున్నారని తాము తెలియజేసినారు. తమ సూచన బాగానే బాగుంది. కాని సన్మానం కేవలం వీరభద్రరావుగారికి ఆంధ్రులుపడిన ఋణంలో ఏ అంశంలో ఒక భాగానికికూడా అది చెల్లుకాదు.



వీరభద్రరావుగారు చరిత్రపరిశోధనలు సరిగా జరుగుతుండని కాలంలో ఆంధ్రులచరిత్ర నాలుగు సంపుటాలుగా రచించి ప్రకటించారు. పరిశోధనలు తక్కువయినా ప్రతిభతో విషయాలను ఊహించి ఆంధ్రులచరిత్రకు ఒకవిధంగా రూపాన్ని యిచ్చారు. తిరువాత పరిశోధనవల్ల క్రొత్తపరిశోధనలెన్నో లభించినవి. ఆ క్రొత్త పరిశోధనలమూలాన చరిత్ర తారుమారయిపోయింది. అంతేకాక నేడా సంపుటాలుకూడా దొరకటంలేదు. కాని, వాటిని యథాతథంగా ముద్రించడంవల్లనూ ప్రయోజనంలేదు. అట్లా చేయడం హాస్యాస్పదం కూడ. ఇప్పుడా ప్రజ్ఞాశాలి నూతనపరిశోధనలను ముందుంచుకొని, ఆంధ్రులచరిత్రను ఆమూలాగ్రంగా సంస్కరించి పునరుద్ధరణం చేయగలిగితే అది ఆంధ్రజాతికి పెన్నిధి లభించినట్లే అవుతుంది. అపరిమిత ఆయనే సమర్థుడు అయినట్లున్నంత సమర్థుడుగా, ఉత్సాహమూ ఇప్పటి చరిత్రపరిశోధకులలో ఎవ్వరికీ ఉన్నట్లు కనబడదు. ముసలితనం వలన కష్టకాలాన్ని అనుభవిస్తూఉన్నా ఉత్సాహమూ, బుద్ధిపాటవమూ నవయౌవనంనాటివలె పొంగుతూ ఆయనను విడనాడకుండా ఉన్నవి. కాబట్టి ఆంధ్రులందరూ అవకాశాన్ని కోలుపోకుండా ఆయనకు కావలసిన సౌకర్యాలను సమకూర్చి ఆయనచేత తమ చరిత్రను ద్ధరింపచేసుకోవడం అవసరము. శ్రీయుతులు మల్లంపల్లి సోమశేఖరశర్మ, నేలటూరి వెంకటరమణయ్య ప్రభృతులగు చరిత్రపరిశోధకులు తాము సేకరించిన నూతనచరిత్రసామగ్రిని ఆచరిత్రచతురాననుని సమ్ముఖంలో ఉంచడానికీ, ఇతరులు చరిత్రరచన ప్రకటనలకు ఎట్టి సౌమ్యసహాయము సమకూర్చి యివ్వడానికీ ఏర్పాటులయితే ఆంధ్రచరిత్రపునర్నిర్మాణం సులభసాధ్యం అవుతుంది. ఆగ్రంథాలవిక్రయం వల్ల వచ్చే సొమ్ము వీరభద్రరావుగారికే ముట్టేనిర్ణయం చేస్తే అది ఉపయోగకరమయిన నిజమయినసత్కారం అవుతుంది. ఇందువల్ల ఆంధ్రులకూ, వీరభద్రరావుగారికీ లాభం కలుగుతుంది. కీర్తి నిలుస్తుంది. తాము సెలవిచ్చినమరిది సత్కారం సత్కారం మాత్రమే అవుతుంది. ఆయనను సత్కరించామని ఆంధ్రులు చంకలుకొట్టుకోవచ్చునుకూడా. అంతకంటే గౌరవం అసమ్మానాని కుంటుందని భావించడానికి వీలుకనపడదు.

వెనక ౧౯౩౦-వ సంవత్సరం చెన్నపురంలో ఆంధ్రసారస్వత సంఘం వీరభద్రరావుగారిని సన్మానించినపుడు వారిచేత ఆంధ్ర చరిత్ర రచింపించడానికి తీవ్రంగా ప్రయత్నం చేసింది. అందుకోసం

'ఆంధ్రచరిత్రప్రచురణసంఘం' అని ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది. దానికి శ్రీ ఉయ్యూరురాజావారు అధ్యక్షులుగను, శ్రీ వేపారామేశం పంతులుగారు ఉపాధ్యక్షులుగను, మరికొందరాంధ్రప్రముఖులు సభ్యులుగాను ఉండిరి. సంస్కరింపబడిన చరిత్ర నాలుగేనవందల పుటల పరిమితిగల పదిసంపుటాలవుతుందని అంచనా వేయబడింది. చెన్నపురంలో ఉండి వీరభద్రరావుగారు చరిత్రరచనాన్ని సాగించడానికయ్యే వ్యయాన్ని శ్రీ ఉయ్యూరురాజావారు భరిస్తామన్నారు. దాన్ని సంపుటం సంపుటంగా ముద్రించి ప్రకటించడంలో విశేషంగా సాయపడతామన్నారు. శ్రీ నాగేశ్వరరావుపంతులుగారు, వీరభద్రరావుగారదేయెత్తున చెన్నపట్టణంలో నిలిచి చరిత్రరచనం మొదలుపెట్టారు. కాని వారికి వెంటనే ఆరోగ్యం చెడింది: చెన్నపట్టణం విడవవలసివచ్చింది. తర్వాత వారికారోగ్యం మళ్లా ఎప్పుడు చక్కబడిందో కాని ఆప్రయత్నం మాత్రం అంతటితో చప్పచల్లారిపోయింది.

ఇటీవల వీరభద్రరావుగారు స్వయంగానే ఆంధ్రచరిత్రరచనానికి పూనుకొన్నట్లును, మొట్టమొదట కాకతీయాంధ్రయుగ చరిత్రను అయిదవసంపుటంగా ప్రకటింపనున్నట్లును పత్రికల్లో ప్రకటించారు. మిక్కిలి వ్యయప్రయాసలవల్లకాని కడతేరజాలని యీఘనకార్యాన్ని వీరభద్రరావుగారు స్వయంగా చేయతలపెట్టడం వారికి సైజమయిన ధీరప్రకృతికీ, కార్యశూరతకూ అనురూపంగానే ఉండవచ్చుగాక ప్రకృతం దేశకాలస్థితులను, వారి వయస్సును బట్టి చూస్తే సాహసమని చెప్పవలసివస్తుంది. ఇపుడయినా ఆంధ్రులీప్రయత్నం నిరంతరాయంగా కడతేరడానికి సహాయసంపదలను ధారాళంగా సమకూరిస్తే తమకు తమ చరిత్ర లభిస్తుంది. వీరభద్రరావుగారికి వేయి సన్మానాలు చేసినట్లవుతుంది. అదే వీరభద్రరావుగారి కీర్తిగౌరవములకు పరమనిదర్శనమై శాశ్వతంగా ఉండిపోతుంది.

ఒకవిధంగా సమగ్రమని చెప్పుకోదగిన ఆంధ్రచరిత్రాన్ని రచించుట కిది పదనయిన అదను. వీరభద్రరావుగారు చరిత్రక్షేత్రంయొక్క గుట్టుమట్టులూ, సారమూ చక్కగా తెలిసిన చిరంతనకర్షకుడు. దోహదానికి మారుమూలల్లో ప్రమగ్గుమండి ఇటీవలి పరిశోధనలవలన వెలికి త్రవ్వి తీయబడిన చరిత్రపరికరాల బలం యథేష్టంగా ఉంది. పోషణానికి పెట్టుబడిపెట్టగలవారు ముందుకు వస్తే ఆంధ్రుల చరిత్ర దివ్యవృక్షమువలె శాఖోపశాఖలతో పుష్టిగా విస్తరిల్లి అమృతఫలశోభితం అవుతుంది. ఈవిషయాన్ని తాము కూడ పర్యాలోచించి ఇందుకు తగినట్లు ప్రబోధప్రయత్నప్రచారాలను సాగింపవలసిందని కోరిక. తాము సూచించిరి సత్కారం వద్దనికాదు. దానికంటె ఇది విశిష్టమనీ, లాభకరమనీ మనవి. ఈపెద్దపనితో కూడా ఆచిన్నపనినీ సాగించవచ్చు.

గన్నవరపు సుబ్బరామయ్య.

వ్యాఖ్యానములు

నాలిక చివరి మాటలు

"నేను హిందువుగా వుండి చచ్చిపోను"

డాక్టరు అంబేత్కరుగారి ప్రతిజ్ఞ యిది.

బాగానే వుంది.

కాని మనవారిలో అనేకులకు దీని అంతర్యం బోధపడలేదు.

కాంగ్రెస్సువారు కూడా దీనిమీద ఖండనలు కురుపించారు.

వారిలో అనేకులు— మహామహులే యేంచెప్పారంటే!

అస్పృశ్యత నేటిది కాదుట. అది నిమిషాలమీద పొమ్మంటే పోదుట. సవర్ణుల హృదయంలో మార్పు కలిగిందిట. అవర్ణులీవిషయం గ్రహించి కొంచెం వోపిక పట్టాలిట.

అస్పృశ్యులకు మట్టుకేనా యీధర్మం?

దేశీయులు గ్రహించవలసిం దేమిటంటే?

కాంగ్రెస్సువారికి తత్క్షణసంపూర్ణస్వరాజ్యం కావాలి.

అంబేత్కరుగారికి నుంచున్న పాళంగా సంపూర్ణహిందుత్వం కావాలి.

ఎవరో తంత్రాలు పన్నుతున్నారనుకోడం యెందుకూ?

అస్పృశ్యులు రమారమీ యెనిమిది కోట్లు.

వారు హిందువులా కారా!

స్వరాజ్యసమస్య యెదట యిది స్వల్పవిషయం అంటే అర్థంలేనిమాట.

హిందువులకూ మాహమ్మదీయులకూ ప్రవర్తిల్లుతూ వున్న తగువు సౌకర్యాల కోసం మాత్రమే.

బ్రాహ్మలకూ, బ్రాహ్మణేతరులకూ వున్న పేచీ కూడా అలాంటిదే.

సవర్ణులకూ, అవర్ణులకూ వున్న పోరు—ఇది పునాదిలోనే పుట్టింది.

అస్పృశ్యత పోగొట్టడం కోసం పనిచేస్తున్నామనుకుంటున్న వారేమని భావిస్తున్నారో గాని యిది మనకు తలప్రాణం తోకకు తెచ్చే సమస్య.

క్రిష్టియనులకు సొంతదేశాలనేకా లున్నాయి.

మాహమ్మదీయులకూ వున్నాయి;

ఒక్క యీ హిందూదేశంలో తప్ప మనకు కాలికింద మట్టి యేదీ ?

ఇలాంటి స్థితిలో మనలోనే చేరతగ్గవారు, ఎనిమిది కోట్లమంది మతాంతరు లయిపోతే మన గతి యేమయిపోతుందో ఆలోచించారా ?

ఇప్పట్లో మనకు దౌర్జన్యం అపాయకరం అంటారు కాంగ్రెస్సువారు.

ఇది వూతం లేనిమాట.

ఏమంటే ? దౌర్జన్యం మనకు సాధ్యమే కాదు. ఇప్పుడే కాదు, మనకు స్వాతంత్ర్యం వున్న రోజుల్లో కూడా మనం దౌర్జన్యం చెయ్యలేకపోయాము.

కాగా, మనం యుద్ధం చెయ్యవలసివస్తుం దనీ, అందుకోసం మన సంఖ్య హెచ్చుగా వుండా లనీ—ఇలాగ యెవరూ వూహించుకోనక్కరలేదు.

మన కిప్పుడు కావలసినవి కత్తులూ కటారులూ కావు, వోట్లు.

బ్రిటిషు పార్లమెంటువారు హిందూరాజ్యాంగయంత్రం పూర్తిగా మన స్వాధీనం చేస్తా రనుకుందాం. అప్పుడు అస్పృశ్యుల వోట్లు యెనిమిది కోట్లూ మనకు లేకపోతే మన గతి యేం కాను ?

మనుష్యులను, మనం అస్పృశ్యులను చూసినంత హీనంగా మరెవరేనా చూశారా ?

చదువు లేక—"నువ్వూ మనిషివే" అని చెప్పేవారు లేక—"నువ్వు వూళ్లోకి రాకూడ" దంటే కామోసు ననుకుంటూ, పంచముడు, యిప్పటిదాకా, యెవ రేం చేసిన కిక్కురు మనకుండా వూరుకున్నాడు.

కాని యిది వెనకటికాలం కాదు.

మనదేశంలో, మొన్న మొన్నటిదాకా కాలం, మన చేతిలో కీలుబొమ్మలాగ మసులుకుంది.

బాగా పరకాయించుకోండి.

కాలం యిప్పుడు త్రివిక్రమావతారం తాల్చి వుంది.

ఉన్నతవిద్యా, పరువు ప్రతిష్ఠలూ సంపత్తీ కలిగించే వృత్తీ, కవ్వింపులతోనూ ప్రలోభనాలతోనూ అల్లిబిల్లిగా పెలివేసుకునివుండే మతాంతరులతోడి సావాసమూ, దొరతనంలో పలుకుబడీ, హిందూరాజకీయనాయకుల బుజ్జగింపూ, అన్నిటికీ పైని వివిధజాతులూ వివిధదేశాలూ పరిస్థితుల పరిజ్ఞానమూ, ఇవన్నీ తలవడంవల్ల పేటెత్తే ఆవేదనా, దానివల్ల వురకలు వేసుకుంటూ పొంగే ఆవేశమూ — ఇన్ని లక్షణాలు గల అంబేత్కరుగారు ఇప్పటిదాకా సైరించుకు రాగలగడమే చాలా ఆశ్చర్యకరంగా వుంది.

అంబేత్కరుగారు ఇతరమతం అవలంబిస్తా మనడంతోటే, వారిని, క్రైస్తవులు ఆహ్వానించారు. మాహమ్మదీయులు పిలిచారు. బౌద్ధులు స్వాగతం చెప్పారు.

మనం.....................?

గుజరాతీదేశంలో, కవిఠా గ్రామంలో, సవర్ణులు పెట్టే హింసలు భరించలేక పంచములు గోలపెట్టేటప్పుడు గాంధిగారు, పంచములను ఆవూళ్ళోనుంచి మరో వూరు లేచిపొమ్మన్నారు.

ఇది మొన్న మొన్ననే జరిగింది.

పంచములు, తరతరాలుగా—యుగయుగాలుగా కొనాచిగా అంటిపెట్టుకుని వున్న జన్మభూమిని విడిచిపెట్టిపోవలసిందేనా ?

ఉపవాసం చేసి పునహొపాక్టు తయారుచేయించిన గాంధిగారు చెప్పవలసిన సలహా యేనా యిది ?

ఇప్పుడు సమన్వయించి చూసుకోండి.

అంబేత్కరుగారు తొందరేపడ్డారా ?

ఇటీవల అస్పృశ్యనాయకులే కొందరు అంబేత్కరుగారి వుద్దేశాన్ని నిరసించినట్టు పత్రికలలో చదివాము.

మేము తెలవక అడుగుతున్నాము.

ఆ అస్పృశ్యనాయకులకు అంబేత్కరుగారి మాటలు బోధపడ్డాయా ?

హృదయం మారిం దని మాటలతో కాదు, చేతలతో చెప్పండి.

ఇవాళ అంబేత్కరుగా రొక్కరే యిలా అన్నారు. మరికొందరు పంచములకు కూడా అలాంటి విసుపు పుట్టకుండా చూడండి.

హిందూదేశంలో యేవూళ్ళోనూ మాలపల్లీ, మాదిగపల్లీ అనే పేటలు వుండకుండా చెయ్యండి.

అంతవరకూ యెవ రేం చెప్పినా నాలిక చివరనుంచి మాట్లాడినట్టే లెక్క.

బెంబేలు పడిపోవద్దు

పన్నెండు జిల్లాల ప్రదేశం, రమారమీ రెండుకోట్ల జనసంఖ్య, పూనుకుంటే—కనీసం తలుచుకుంటే కొండలు పిండిగొట్టగలం; కాని నరాలలో బిగి యేదీ? అసలు చైతన్యం మాత్రం యెక్కడిదీ?

"నాతాతలు రాజాంగంగా బ్రతికా" రనే పూర్వస్మృతీ, "నేనాంధ్రుడ" ననే ఆత్మప్రత్యయమూ, "ఇది యిరవయ్యో శతాబ్ది" అనే కాల జ్ఞానమూ యెంతమాత్రమూ లేవు మనకి.

ఇంత లిగాడు స్థితిలో, ప్రపంచకంలో యేమూలా, యేజాతీ లేదు.

ఇలాంటి మనమీద, సాధు వరదరాజంపంతులుగారు, యిప్పటిదాకా యెంతో ఆశపెట్టుకుని వున్నారు.

కాని, నేటికి, వారికి మన పరిస్థితులు చక్కగా బోధపడ్డాయి.

అయితే: మన కద్దరు దిగుమతులూ, మన హిందీకలవరింతలూ, మన జేజేలూ చూసి, వారు, మధ్యమధ్య "సజీవం కాకపోతే జాతి యిలా వుంటుందా?" అని భ్రమపడుతున్నారు.

అంచేతే వారు, కొద్ది రోజుల్లో మనం తమ మహాద్యమానికి సాయపడకపోతే ప్రాయోపవేశం—నిరశనవ్రతం అవలంబిస్తానని ప్రకటించారు.

జాతియొక్క అభ్యుదయంకోసం యిలాగ గండకత్తెర తగిలించు కోడం సామాన్య మైన పని కాదు.

నిజమే. హద్దు లేని ఆవేదనలో కుతకుతలాడిపోతూ వున్న పంతులుగారు ఇలాగ విసిగిపోవడం సహజమే. కాని నిరశనవ్రతం అవలంబించడం మేము ప్రశంసించలేము.

నిరశనవ్రతం స్త్రీలకు కూడా నింద్య మైన పని. ఇది అసమర్థతకూ, అనౌచిత్యానికీ గుర్తు.

కాకపోయినా, ఎక్కణ్ణుంచో గాలివానకు కొట్టుకువచ్చిన హిందీని పట్టుకుని తమ సొంత—మాతృభాషకు ఎసరుపెట్టుకుంటూ వున్న ఆంధ్రులు నిరశన వ్రతాలతో దారికి వస్తారా?

అరవదేశాన్ని జయించడంలో—ఆక్రమించడంలో పాలించడంలో—తెనుగుముద్రతో ఆదేశానికి ప్రకాశం కలిగించడంలో రక్తం ధారపోసిన యోధుల సంతతివారు వరదరాజం పంతులుగారు.

అలాంటివారి కిలాంటి వూహ తోచడం ఆశ్చర్యకరంగా వుంది.

అరవదేశంలో స్థిరపడిపోయివున్న సుమారు ముప్ఫయిలక్షల ఆంధ్రులకు తెనుగు చదవడమూ రాయడమూ, చివరికి మాట్లాడ్డమూ నేర్పడం అంటే మాటలతో నెరవేరేది కాదు.

అపనికి పూనుకోడానికి తగిన చిత్తసంస్కారం తెనుగు జిల్లాలలో వున్నవారి కెవరికీ లేదు. ఎప్పటి కేనా అది వరదరాజం పంతులుగారివల్లనే నెరవేరుతుంది.

విసువుదల వుత్సాహాన్ని దిగపికేస్తుంది. కార్యశూరులు దాన్ని చేరనివ్వకూడదు.

ఇవాళ యిలా వున్నాం కాని నిరాశ వద్దు.

దక్షిణాంధ్రులకు మళ్లీ స్వచ్ఛ మైన తెనుగులో మాట్లాడుకోవాలని ఆశపుట్టింది. సరి అయిన తెనుగు నేర్చుకోవాలనే సంకల్పం కలిగింది.

వరదరాజం పంతులుగారు, ఇవాళ—చిన్నప్పటినుంచి దక్షిణాంధ్రులను ఉత్తరాంధ్రులతో సరిగా దిద్దాలనే ఏమైనా ప్రారంభించనక్కరలేదు. దక్షిణాంధ్రుల ఆశా, సంకల్పమూ వ్యర్థపక్షాలు అయిపోకుండా ప్రోత్సాహం చేస్తూవుంటే అదే చాలు. ఎప్పటి కేనా దక్షిణాంధ్రులలోనే తమ అభ్యుదయానికి తగిన కార్యదీక్ష కలుగుతుంది.

ఏమంటే? దక్షిణాంధ్రులకు చుట్టూరా అరవం కమ్ముకుని వుంది. వారికి తమ మాతృభాషమీద సమధిక మైన అభిమానమూ, ఆదరమూ పుట్టడానికదే మంచి సన్నివేశం.

వరదరాజం పంతులుగారి ఆవేదనకు మేము హృత్ప్రశంస లందిస్తున్నాము; కాని నిరశనవ్రతం—ధిక్! బెంబేలు పడిపోవద్దని మేము వరదరాజం పంతులుగారిని ప్రార్థిస్తున్నాము.

మా చెవిలో జోరీగ గుంగురు మంటోంది

ఆంధ్రరాష్ట్రీయాందోళనమా మనకు ప్రధానం స్వరాజ్యాందోళనమా?

ఇదీ విషయం.

జాతియొక్క పత్రికలన్నీ ఆంధ్రరాష్ట్రీయాందోళనమే ప్రధానం అంటున్నాయి; కాని త్రివేణిపత్రికాసంపాదకులు కోలవెన్ను రామకోటీశ్వరరావు పంతులుగారు మాత్రం స్వరాజ్యాందోళనం ప్రధానం అంటున్నారు.

"స్వరాజ్యము వస్తే ఆంధ్రరాష్ట్రము రానే వస్తుంది"ట. ఈలోపుగా ఆంధ్రరాష్ట్రం వస్తే అది నిర్జీవంగా వుంటుందిట. "ఇప్పటి నిర్జీవము లైన రాష్ట్రాలవంటిదే ఒక ఆంధ్రరాష్ట్రము ఏర్పరచిపెట్టి, ఇంకా గవర్నరులకు ఐ. సి. ఎస్. ఉద్యోగస్థులకు పని కల్పించి, ఏవో కొన్ని చిల్లర ఉద్యోగాలు, ఒకటిరెండు ప్రాజెక్టులు మనకు ఇచ్చినంతమాత్రాన సంతోషించవలసిన దేనా?" అని అడుగుతున్నారు పంతులుగారు. అయితే: స్వరాజ్యము వస్తే తనంతట అదే వచ్చే ఆంధ్రరాష్ట్రానికి మాత్రం గవర్నరు అక్కరలేదూ? స్వరాజ్యం వచ్చాక ఐ. సి. ఎస్. పరీక్షలో, అలాంటివో ఇంగ్లాండుతో పని లేకుండా ఇండియాలోనే జరుపుకోవచ్చు గాని స్వరాజ్యం చక్కగా నిర్వహించబడాలంటే ఐ. సి. ఎస్.లవంటి సమర్థులు మనకు అక్కర లేదూ? ఆంధ్రరాష్ట్రం వస్తే చిల్లరవుద్యోగాలేనా మనకి వస్తాయి. ఇప్పుడవి కూడా మనకి కరువుగానే వున్నాయి కాదూ? ఒకటి రెండు ప్రాజెక్టు లంటే పంతులుగారి దృష్టికి ఏమీ అనడం లేనట్టుంది. కాని రెండు అక్కరలేదు, తుంగభద్రప్రాజెక్టు వొక్కటి కల్పిస్తే చాలదూ, రాయలసీమ భాగ్యవంతమై ఆంధ్రదేశం సుభిక్షంగా వుండడానికీ?

ఇంతకీ, వుద్యోగాల కోసమేనా మనం ఆంధ్రరాష్ట్రాందోళనం ప్రారంభించి వుండడం?

పైగా, భాషాప్రకర రాష్ట్రనిర్మాణం హిందూదేశానికిప్పట్లో అభిప్రాయకరమైతే మన కాంగ్రెస్సెందుకు చేసిందీ అపని? కాంగ్రెస్సు ఆదేశం సులభంగానూ, శీఘ్రంగానూ వ్యాపించి స్వరాజ్యంకోసం కలసిపోడానికి చిన్న చిన్న వలయాలు అవసర మయితే, దొరతనంవల్ల కలగవలసిన ప్రయోజనాలు పూర్తిగా సిద్ధించడానికీ, ఒక్కొక్క భాగంవారు ప్రభుత్వంలో తగినంత పలుకుబడి సంపాదించుకోడానికీ కూడా చిన్న వలయాలు అవసరం కావూ?

గాంధిగారు స్వరాజ్యం సాధించడానికి ఒక్క బార్డోలీతాలూకానే యెందుకు ప్రధానరంగంగా పనిచేశారో పంతులుగారు గ్రహించారా?

"పోనీ, అంత ఆంధ్రాభిమానమే ఉండి స్వరాజ్యము కంటె ఇదే ముఖ్యమని కొందరికి తోచిన ట్లయితే కాంగ్రెస్సులో లేని మితవాదులు, జస్టిస్సువారు ఇందుకొరకై పాటుపడరాదేమి?" అంటున్నారు పంతులుగారు. బాగానే వుంది. అయితే ఆంధ్రరాష్ట్రాందోళనం ప్రారంభించినవా రెవరూ? జస్టిస్సుపక్షం యెప్పుడు పుట్టిందో, ఆంధ్రనాయకులు సుడిగుండంలో పడి ఆంధ్రరాష్ట్రాందోళనం యెప్పుడు మానేశారో పంతులుగారు చెప్పుదేనా కొంచెం

పరిశీలిస్తారా ? మరిన్ని, భాషైకరాష్ట్రసిద్ధాంతం లేవనెత్తినవారు నాగేశ్వరరావుపంతులు వగైరాలే కాని లిబరల్సుకి ప్రాంతీయదృష్టి యెప్పుడూ లేదని వొకరు చెప్పాలా పంతులుగారికి ?

"రౌండుటేబులుకు వెళ్లిన బొబ్బిలిరాజాగారు గాని, సర్ (అప్పుడూనా ?) ఎం. రామచంద్రరావుగారు గాని ఎందుకు వీరునుండి ఆంధ్రరాష్ట్రమును దిగుమతి చేయలేదు ?" పంతులుగారు చాలా నిక్కచ్చిగా వేస్తున్నారీప్రశ్న. మాకు తెలిసినంతలో రామచంద్రరావుపంతులుగారికి ఆంధ్రోద్యమంమీద యెప్పుడూ అభిమానం లేదు. ఆంధ్రరాష్ట్రం అంటే వారికి అనిష్టమే కాదు బెదురుకూడాను. అలా అయితే, వారు కాకినాడ ఆంధ్రసభకు అధ్యక్షత యెందుకు వహించాలీ అంటే స్నేహాన్ని, సాహచర్యాన్ని, మరికొన్ని ప్రత్యేకకారణాలనూ పురస్కరించుకుని పోలవరం జమీందారుగారు మొదలయినవారు పిలిచారు కనకనూ. అధ్యక్షత విడిచిపెట్టతగింది కాదు కనకనూను. కాకపోయినా, అసలు ప్రతిపాదకులే ప్రస్తావాన్ని విరమించుకున్నప్పుడు అధ్యక్షుడు—దానిమీద యిష్టం లేని అధ్యక్షుడు దాన్ని పట్టుకుని పాకులాడవలసినఅవసరంయేమిటీ?

ఇక బొబ్బిలిరాజాగారి విషయం. ఆంధ్రరాష్ట్రాందోళనం మంచి విజృంభణంలో వున్నప్పుడూ, మనవారు ఆవుద్యమాన్ని విడిచిపెట్టినప్పుడూ రాజాగారు మైనారిటీలోనే వున్నారో, మైనారిటీమెజారిటీలను గురించి యోచించవలసిన పని లేని యింకా చిన్నవయస్సులోనే వున్నారో ? కాకపోయినా, అసలు, ఆంధ్రరాష్ట్రాందోళనం ప్రారంభించిన ఆంధ్రప్రముఖులు స్వరాజ్యం కోసం దాన్ని విడిచిపెట్టారని సమర్థిస్తూవున్న పంతులుగారు, జస్టిసుపక్షాశయాలకోసం రాజాగారు కూడా ఆంధ్రరాష్ట్రప్రస్తావన వదులుకున్నారని యెందుకు అనుకోగూడదూ ?

ఇంతకీ: రామకోటీశ్వరరావుపంతులుగారిలా అంటున్నారు, గాని కాంగ్రెస్సాంధ్రులకు కూడా ఆంధ్రరాష్ట్రం యిష్టమూ అవసరమూ కూడానూ; గాని గాంధిగారి సర్వోపాశనంలో పడి వారు దొరతనంమీద నాన్‌కో ఆపరేషన్ ప్రయోగించారు కనక వారికి రాష్ట్రం అడగడానికి వీలు లేకపోయింది. అంచేత వారు పబ్బిచ్చి రెడ్డినాయుడుగారిని, మరికొందర్ని లండను పంపించారు. లండను వెళ్లివచ్చిన రాయబారులకు ఇటీవల విందుచేసి, ఆసభలో నాగేశ్వరరావుపంతులుగారే యిలా చెప్పివున్నారు. ఆమాటలు యిప్పుడేనా పంతులుగారికి జ్ఞాపకం వచ్చాయా ?

ఏతావతా: రామకోటీశ్వరరావుపంతులుగారు, తాము ఎవరి వాదాన్ని విమర్శిస్తూ ఈ వ్యాసం రాశారో యెక్కడా సూచన చెయ్యలేదు. కాకపోయినా, కాంగ్రెస్సువారు, తామే కక్కిన (మాంటుఫర్డుసంస్కరణాలకు సంబంధించిన) శాసనసభలకే మళ్ళీ యెగబాకుతూ వున్న యిప్పుడు వారి విమర్శ చెయ్యడంలో యేమీ ఔచిత్యం లేదు.

ఈ సందర్భంలో వొక విశేషం మాత్రం స్ఫుటంగా కనపడుతోంది. అదేమిటంటే ?

రామకోటీశ్వరరావుపంతులుగారు, ఇప్పుడు, తమ త్రివేణిపత్రిక కోసం వొక నిధిని సమకూర్చాలని సంకల్పించుకునివున్నారు. దాన్ని తొరగా—తప్పకుండా పూర్తి చెయ్యవలసిందని దేశీయులకు విన్నపం చేస్తూ అందులో సంతకం చేసినివారిలో మూడుపాళ్ళు అరవలున్నారు. ఆంధ్రరాష్ట్రం విడిపోయివుంటే ఆ అరవలు ఆవిన్నపం చేస్తారా ? తెనుగువాడెవడేనా రాసి పట్టుకువెడితే అందుమీద సంతకం చేస్తారా !

నిజమే. ఈ సంకల్పసిద్ధి కోసమేనా పంతులుగారిప్పుడు యీ వ్యాసం రాయడం సహజంగానే వుంది.

అయితే "ఏవో కొన్ని చిల్లరఉద్యోగాలూ, ఒకటి రెండు ప్రాజెక్టులూ మనకు యిచ్చినంతమాత్రాన సంతోషించవలసిన దేనా ?" అని అడిగారు పంతులుగారు. ఆ ప్రశ్న యిప్పుడు మా చెవిలో గింగురు మంటోంది.

నక్కబాయి టాకీ.

నక్కబాయి పేరితో తెనుగుటాకీల సంఖ్య పెరిగింది; కాని యోగ్యత బగ్గంపాడయిపోయింది.

నిజంగా; తెనుగుజాతి కీనక్కబాయిటాకీ వొక పెద్ద మచ్చ.

ఇందులో కవిత్వమూ, సంగీతమూ, అభినయమూ, పాత్రౌచిత్యమూ, శబ్దగ్రహణమూ, ఫోటోగ్రాఫీ, ఆంధ్రప్రతిష్ఠ—సమస్తమూ చెడిపోయాయి.

నటీనటులూ, డైరక్టరూ, ఫిలింయజమానులూ యీ విధ్వంసకాండలో సమంగా పాటుబడ్డారు.

"ఆంధ్రసాక్కట్టు" చిలకమర్తి లక్ష్మీనరసింహకవిగారి పాటుదీల్లో చాలా యెక్కువ.

మొత్తంమీద, అందరూ డబ్బుకోసం తక్కిన సమస్తమూ విడిచిపెట్టేశారు.

ఇప్పటివరకూ తయారయివున్న తెనుగుటాకీలన్నీ చూడగా టాకీలో యేవిధంగా పాలుపుచ్చుకోడానికి గూడా తెనుగువారు పనికిరారని తేలుతోంది.

జాతి కంతకూ యిలాంటి అపకీర్తి వస్తూవుంటే రసికు లంతా నిద్రపోతున్నారా ?

డబ్బు, పరదేశాలకు పోతోంది. కళా, కాటికి పోతోంది. ఇక మనకు టాకీ లెందుకూ ?

తెనుగులో చక్కని టాకీలు తయారుచెయ్యడాని కర్తలైన డైరక్టర్లు లేకపోతే, యిప్పటి డైరక్టర్లందుకు తగరని చెప్పడానికేనా దేశంలో విమర్శకులు లేరూ ?

హిందీవల్ల తెనుక్కి జరుగుతూవున్న అపకారం

ఇటీవల హిందీప్రచారసప్తాహదినోత్సవంలో దక్షిణభారత హిందీప్రచారసభవారు మాతృభాషాదినం అని ఒక ప్రహసనం జరిపారు. అది వా రెందుకోసం జరిపారో అది అప్పుడే దేశీయులకు అర్థం అయింది. ఆ వుత్సవపు సభలో భారతిసంపాదకు లయిన శ్రీగన్నవరపు సుబ్బరామయ్యపంతులుగారిని కూడా ఒక వక్తగా నిర్ణయించారు. ఈ గౌరవానికి మురిసి పంతులుగారు హిందీప్రచారాన్ని సమర్థిస్తా రని హిందీప్రచారసభవారు ఆశించివుంటారు; కాని యిందుకు వ్యతిరేకం జరిగింది సుబ్బరామయ్యపంతులుగారి ఉపన్యాసం లోనుంచి. స్థలం చాలక కొన్నిభాగాలు మాత్రమే ఇక్కడ ప్రకటిస్తున్నాము.

సంపాదకుడు

నాకు పండ్రెండేళ్లుగా భారతి సంబంధం ఉండడంవల్ల తెలుగువారి రచనలతో పరిచయం బాగావుంది. వాటితత్త్వం తెలుసుకొనే అవకాశం అందువల్ల ఏర్పడింది. హిందీచదువుకున్న మా తెలుగువారు హిందీలోనుండి చేసిన అనువాదాలూ, తాము సొంతంగా వ్రాసిన రచనలూ హిందీసంప్రదాయాలను అవలంబించి ఉండడం స్పష్టంగా కనపడుతుంది. కొంతమంది తెలుగుమాటలు మరిచి హిందీమాటలు కలపడంకూడా కద్దు. దీనికి ఎన్నయినా నిదర్శనాలు చూపవచ్చును; చూపగలను. కాని అందు కిది కాదు తరుణము. ఇట్లా తెలుగులో తెలుగుదనం సన్నగిల్లిపోతూ వుందంటే తెలుగువారికి విచారం కలగదూ! తెలుగుమాటే ఏల? ఇతరభాషల విషయంకూడా అంతే. మాతృభాషలస్థితి యిదివరకే ఇంగ్లీషు ప్రాబల్యాన శ్రుతిమించిందన్న సంగతి అందరికీ తెలుసు. ఇప్పుడు హిందీవల్ల రాగానపడిపోతూవుంది. అందుకోసమని వారివారి మాతృభాషలను కాపాడుకోమని చెప్పడం అత్యవసరం అవుతుంది. మాతృభాషలో మంచిప్రవేశం సంపాదించుకొని దాని హృదయాన్ని కనుగొన్నవారు ఎందుకోసమయినాసరే, ఎన్ని అన్యభాషలను నేర్చుకొన్నా తమ మాతృభాషవ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోగలరు. ఇది మాతృభాషల విషయం.

ఇంక జాతీయభాష విషయం మనవిచేస్తాను. భారతదేశవాసు లందరూ ఏకజాతివారనీ, వారు ఎన్నిమతాలవారయినా ఎన్నిభాషలవారయినా సరే, వారికందరికీ భారతదేశ వ్యవహారాలు సగటున చక్కదిద్దుకోడానికి ఒక సామాన్యభాష అవసరమనీ అట్టి భాషగా ఉండతగింది హిందీ అనీ, అది స్వరాజ్య సంపాదనానికి అవశ్యమయిన ప్రధానసాధనాలలో ఒకటనీ, మనదేశ నాయకులందరూ ఏనాడో నిర్ణయించారు. వారి నిర్ణయాన్ని, ఆదేశాన్ని అనుసరించి హిందీ ప్రచారసభ మొలకెత్తి ఆ భాషను వ్యాపింపచేస్తూవుంది. అఖిలభారతజాతి ఉద్ధరణంకోసం ఏర్పరుచుకొన్న ఆ హిందీభాషను, వ్యవహార జ్ఞానంకోసం నేర్చుకోవద్దని తనలోని భారతీయ రక్తం ఇంకిపోనంతవరకూ ఏ భారతీయుడూ చెప్ప సాహసించడని నా విశ్వాసం. ప్రతికూల ప్రచారంవారుకూడా అదే చెబుతున్నారు. అయితే జాతీయభాష స్థానమూ, దానికి చూపవలసిన గౌరవమూ వేరు; మాతృభాషస్థానమూ, దానికి చూపవలసిన గౌరవమూ వేరు. మొదటిది మాతృభాష, తరువాతిది జాతీయభాష. కాని ఇంగ్లీషు చదువువచ్చినతర్వాత అది తల్లకిందులయిపోయింది. గౌరవము ఆ అన్యభాషమీద కలిగిపోయింది. మాతృభాష అగౌరవాన్ని పొందుతూవుంది. ఈముప్పు కడుపుకూటికోసం వచ్చింది. ఇప్పుడిప్పుడు అన్నిభాషలవారూ తమ తప్పును తెలుసుకొంటున్నారు. దిద్దుకోవడానికి ప్రయత్నాలు సాగుతూవున్నవి. ఇంతలో హిందీవచ్చింది. మళ్లీ మాతృభాషకు మరొకపీడ కలిగింది. అది తొలగిపోవడముకోసమే ఇప్పుడు హిందీ ప్రచారానికి ప్రతికూలంగా వాదాలు బయలుదేరడం. ఆయాభాషలవారు ఈహిందీప్రచారంకోసం వేలకొలదిగా ధనమునిచ్చినారుకాని తమతమ మాతృభాషలకోసమని ఏమీచేశారుకారు. ఎన్నోపరిషత్తులు, సమితులు, సంఘాలు పేరుకున్నవి గాని మాతృభాషోద్ధరణం విషయంలో అవి చేసినపనికూడా పేరుమాత్రంగానే కనపడుతూవుంది. నాపన్నెండేళ్ల అనుభవాన్నిబట్టి చెప్పుతూ ఉన్నాను, ఈ కాలంలో ఉత్పత్తి అవుతూవుండే సాహిత్యాన్ని – గ్రంథరూపమయినాసరే, వ్యాసరూపమయినాసరే చూస్తూవుంటే అది నానాటికి భ్రష్టం అవుతూవుండడం స్పష్టంగా నాకు గోచరమవుతూ ఉంది. 'హిందీ–తెలుగు' అనే వ్యాసం వ్రాసిన సంచికలోనే మా తెలుగుస్థితిని గురించి 'భ్రష్టాంధము' అనుపేర ఒకవ్యాసం వ్రాశాను. ఒక తెలుగుకే కాదు. కన్నడానికీ, అరవానికీకూడా పట్టింది యీగతి. ఆ భాషల పరిచయం కూడా కొంత నాకుండడం మూలాన వాటిల్లో లోపం తెలుసుకోగలిగాను. ఇప్పటికైనా కన్ను తెరచి పరభాషలవ్యామోహాన్ని దూరంగాపెట్టి తమతమ భాషల నుద్ధరించుకోవడం మిక్కిలి అవశ్యకమని ఆయా భాషలవారిని హెచ్చరిస్తూవున్నాను.

హిందీప్రచారకులు కొందరు 'మాతృభాష అక్కరలేదు. హిందీ చదివితే చాలు అనికూడా ప్రచారము చేస్తున్నా' రని ప్రతికూలవాదులు సకారణంగా నిరూపిస్తూవున్నారు. హిందీ ప్రచారకులు అట్లాచేయడం అన్యాయం అనక తప్పదు. ఇంకొక విషయం. హిందీ ప్రచారసభ తాను ప్రచారం చేయడంలో అర్థంవుంది. తన బరువును తగ్గించుకోవడానికని–సభవారు హిందీవ్యాప్తికోసం అనవచ్చును. ఎట్లయినా ఫలం ఒకటే కేండి–ప్రారంభ పాఠశాలలనుండి కళాశాలలవరకు అన్ని తరగతుల పాఠశాలలలోనికి హిందీని ఎక్కించవలెనని బాగా ప్రయత్న ప్రచారాలు చేస్తూవుంది. కొన్నింటిలోకి ప్రవేశం కలిగింది కూడా–నియత విషయంగా అవునో కాదో కాని ఐచ్ఛికవిషయంగా మాత్రం అగును. కళాశాలలలోమాత్రం అయితే సహింపవచ్చును గాని ప్రాథమిక మాధ్యమిక ఉన్నత పాఠశాలలలో హిందీ ప్రవేశము దుస్సహం. నేటి పాఠశాలలలో చదువు భారతీయసంప్రదాయానికి విరుద్ధమయింది. అది స్వతంత్రజీవితానికి పనికిరానిది. అట్లాటి పాఠశాలలలో ఎంతోసొమ్ము వ్యయపెట్టి,

ఎంతోకాలము చదివి ఉన్నతపరీక్షలలో ఉత్తీర్ణులయినవారికి కూడ ఎందులోనూ, ఎందుకుగాని పనికివచ్చేటంత ప్రవేశం లేకపోవడం మనకు అనుభవసిద్ధము. ఈమాత్రానికోసం మనపిల్లలు అనావశ్యకాలు అయిన అనేకవిషయాలను పాఠశాలలో చదవడం అనివార్యమవుతూవుంది. వాటికితోడు హిందీని ఒకదానిని వారికి క్రొత్తగా నెత్తికెక్కించడం అనాలోచితమైనపని. అనావశ్యకాలయిన విషయాలను చదవడంచేత శ్రమించి కొయ్యబారుతూఉండే పిల్లల మృదువైన మెదడును రాయిపారచేయడం అవుతుందికాని దానికి చైతన్యాన్ని ప్రసాదించి వికసింపజేయడం ఎన్నడూకాదు. ఇట్లా హిందీని చేర్పవలెనన్నకోరిక ఉన్నపుడు అనావశ్యకాలయిన వాటిలో దేనినైనా మాన్పించగలిగినారా ? మన కది సాధ్యమా ? అస్వతంత్రులకు అది ఎట్లాసాధ్యం అవుతుంది ? కాబట్టి యిప్పటి స్థితిలో హిందీని పాఠశాలల్లో ప్రవేశపెట్టడం మిక్కిలి పొరపాటు. ఎన్నియేండ్లు ఎన్నివిధాలుగా ప్రచారప్రయత్నాలు చేసినా ఇతర భాషలవారు ఎన్నడుకూ హిందీభాషవారు కాబోరు. ఎన్నివిధాల పాడయినా తమతమ భాషలనే ఆయాప్రాంతాలవారు వాడుకోక తప్పదు. కాబట్టి హిందీప్రచారం ఒకహద్దుకు అవలనుండియే జరగవలెను. అపుడు దానికి దెబ్బతగలదు. అంతవరకూ ఉపద్రవం తప్పదు దానికి.

నేను తెలుగువాడను ; తెలుగునుగురించి మాట్లాడుతూవున్నాను. మా తెలుగువారి కీవిషయంలో కొంత సలహాయివ్వడం అవసరం. ఇప్పుడు హిందీవచ్చినవారన్న అరున్నర లక్షమందిలో మా తెలుగువారి సంఖ్య తక్కిన భాషలవారి సంఖ్యకంటె హెచ్చు. ఇందులోనే కాదు, సత్యాగ్రహాల్లో, జైళ్ళకు పోయినవాళ్ళల్లో, ఇతరదేశీయ కార్యాలు చేసినవారిలో ఈ దక్షిణభారతంలో ఇతరప్రాంతాలవారికంటె మా తెలుగువారి సంఖ్యే అధికము. ఎక్కువ కష్టనష్టాలకు పాలయినవారూ వారే. పొంగు ఎక్కువగలవారు మావారు. ముందు వెనుకచూచే స్వభావంలేదు మావారికి. ఏ ప్రాంతం వాడయినా సరే ,దూకండి' అని నిప్పులగుండాన్ని చూపితేచాలు—వాడు ఎట్లాగూ దూకడుకదా, ఉడకు దానిదగ్గరకయినా రానక్కరలేదు. మావారు కండ్లుమూసుకొని దూకి కాలిపోతారు. దేశసేవాధురంధరులని అందరూ పొగడుతూ వుంటే వుబ్బిపోతారు. ఏ వెల్లువ దేశాన్ని అలుముకొనివచ్చినా ముందు దానిలోపడి కొట్టుకుపోయేవారు మావారు. ఏశక్తి దేశాన్ని మ్రింగజూచినా మొదటికబళం మావారే. లాభంవుండే కార్యాల్లో మావారికి కడబంతిలో కడపటనైనా స్థానం ఉండడం కష్టం. ఇదంతా అందరికీ బాగా తెలిసిందే. ఇంత అమాయకంగా ప్రవర్తించడం ఎంతో అపాయకరమనీ, పొంగు ఎప్పుడూ పనికిరాదనీ, తాము చేయదలంచిన ప్రతి చిన్నకార్యాన్ని అణువు అణువుగా చక్కగా పరిశీలించి గుణదోషాలను నిర్ణయించి ఆత్మగౌరవప్రతిష్ఠలకు భంగం కలుగకుండా ఆత్మోద్ధరణానికి, అన్యోన్యస్థితికి ఏమాత్రమైనా ఉపకరించేటట్లయితేనే చేయవలసిందని మావారిని కోరుతాను. ముఖ్యంగా ఈ హిందీ నేర్చుకొనేవిషయంలో అగ్రులైనవారు చాల జాగ్రత్తపడి మాతృభాషను బాగా అధ్యయనంచేసి తర్వాత హిందీని వ్యవహారమాత్రజ్ఞానం కలిగేమాత్రంగా—హిందీలో పరీక్షలు అక్కరలేదని నా యభిప్రాయం—చదువవలసిందని హెచ్చరిస్తాను. ఇంతేకాకుండా మాతృభాషాభివృద్ధికోసం సాధ్యమైనంతప్రచారాన్ని చేస్తూ విద్యావిహీనులగు తమ సోదరాంధ్రులు విద్యావంతులై, వారును సర్వకార్యములయందును తమకు చేదోడువాదోడుగ నుండునట్లు చేసికొందురు గాక యని కోరుతాను.

సరస్వతీగ్రంథమండలి

కంభంవారి సత్రమువీధి — రాజమహే[illegible]

నవలలు—నవరసభరితములగు నవలలు—ముచ్చటగూర్చు బొమ్మలతో—ముద్ద[illegible] క్యాలికో[illegible]ండుతో—రెండుమాసముల కొక్క చక్కని నవల. నడుమ నడుమ చిన్నచిన్న అనుబంధగ్ర[illegible]చుండును. చందాదారులకు ప్రవేశరుసుము రు 0–4–0 చందాదారులు ఒకేసారి రు 7–8–0 [illegible]ందుగా పంపినచో వరుసగా ఆరుపుస్తకములు అన్‌రిజిష్టర్డు పార్సిలుగా పంపుదుము.

ఇంతవరకు వెలువడిన గ్రంథములు

11 ప్రేమసుందరి 1 8 0
12 చోరశిఖామణి 1 8 0
13 లక్ష్మీప్రసాదము 1 8 0
14 హాస్యారహస్యము 1 8 0
15 ఫాస్టు (1 భాగము) 1 8 0
16 ఫాస్టు (2 వ భాగము) 1 8 0
17 కుముద్వతి 1 8 0
18 చిన్నకోడలు 1 8 0
19 రహస్యభేదనము 1 8 0
20 సింహగడము 1 8 0
21 మణిహారము 1 8 0
22 మొగలాయీదర్బారు (1 వ భాగము) 1 8 0
23 ఘటనాచక్రము 1 8 0
24 రాజసుందరి 1 8 0
25 కుంకుమభరణి 1 8 0
26 జాగిలము 1 8 0
27 మొగలాయీదర్బారు (2 వ భాగము) 1 8 0
28 సరస్వతి 1 8 0
29 ఆనందాభాయి 1 8 0
30 హాస్యాన్వేషణము 1 8 0
31 మొగలాయీదర్బారు (3 వ భాగము) 1 8 0
32 గంగ 1 8 0
33 మొగలాయీదర్బారు (4 వ భాగము) 1 8 0
34 కోహినూరు 1 8 0
35 ఆటీన్‌మణేలా 1 8 0
36 అపరిచిత 1 8 0
37 అంతఃపురము 1 భా॥ 1 8 0
38 అంతఃపురము 2 భా॥ 1 8 0
39 అగ్రహారము 1 8 0
40 ఛిన్నహస్తము 1 భా॥ 1 8 0
41 ఛిన్నహస్తము 2 భా॥ 1 8 0
42 కంకణరహస్యము 1 8 0
43 సంజీవి 1 భా॥ 1 8 0
44 సంజీవి 2 భా॥ 1 8 0
45 వజ్రరాణి 1 8 0
46 హాస్యాభ్రమ 1 8 0
47 కాశీఖండము 1 8 0
48 సేవాశ్రమము 1 భా॥ 1 8 0
49 సేవాశ్రమము 2 భా॥ 1 8 0
50 దాసీకన్య 1 8 0

అనుబంధములు

1 మృత్యురంగిణి 0 12 0
2 అభాగిని 0 12 0
3 ఛద్మవేషి 0 12 0
4 విదురుని యుపదేశములు 1 0 0
5 కాంచనమాల 1 0 0
6 సీమంతిని 1 0 0
7 సుశీల 1 0 0
8 శశిరేఖ 1 0 0
9 యమునాబాయి 1 0 0
10 శ్యామల 1 0 0
11 కాంతంకథలు (చిన్నకథలు) 1 0 0
12 కాలసర్పి 1 0 0
13 భారతకథాసారం 1 0 0
14 కథాకల్పవల్లి (చిన్నకథలు) 1 0 0
15 అరక్షణీయ 1 0 0
16 మాధవి 1 0 0
17 లలిత 1 0 0
18 పెండ్లిదండ 1 0 0
19 కథావళి 1 0 0
20 నాలుగుకథలు 1 0 0
21 సీతిప్రబోధిక 1 0 0
22 ఆదర్శము 1 భా॥ 0 12 0
23 ఉదంకుడు 0 12 0
24 భేతాళకథలు 0 12 0

నాటకములు

1 మార్కండేయ 0 12 0
2 అహల్యాశాపవిమోచనము 0 12 0
3 మీరాబాయి 1 0 0
4 వరమాల 1 0 0
5 షాజహాను 1 0 0
6 సూర్జహాను 1 0 0
7 దుర్గాదాసు 1 0 0
8 చంద్రగుప్త 1 0 0
9 దంపతులు 1 0 0
10 విజయవిజయం 1 0 0
11 భక్తకుచేల 1 0 0

☞ ఈ గ్రంథములు రాజమండ్రిలో కళాభివర్ధనీ పరిషత్తులలోను దొరకును.

చిత్రమూలము :—చిత్రక - అగ్ని — Plumbago zeylanica. ఎఱ్ఱని చిత్రమూలము— Plumbago R oea.

స్వరూపము

ఇది రమారమి 2 గజముల యెత్తువరకును పెరుగును. ఇది క్షుపజాతిలోనిది. దీని కాండము సాఫుగా నుండును. ఆకులు చిన్నతీగల పాకులను బోలి యుండును. వానికంటె కొంచెము గుండ్రముగా నుండును. ఆకులు విడివిడిగా నుండును. దీని కుత్తేణువంటి వెన్నులు బయలుదేరును. పక్కిరికాయలవలె నవి బట్టలకు పట్టుకొనును. వేరు పాడవుగను చిదుగగొట్టిన పసుపురంగుగను యుండును. దీనిలో ఎరుపు, తెలుపు, పసుపుపచ్చరంగుల భేదముతో మూడు జాతులు కలవు. పూవుల రంగులబట్టియు, కాండముయొక్క స్వల్పమగు రంగును బట్టియు జాతిని నిర్ణయించుకొనవలయును. దీని యితరాంగములకంటె వేరునకే ప్రాశస్త్యమెక్కుడు.

గుణములు

దీనివేరు మిక్కిలి కారవుగుచి గలది. వేడిచేయు స్వభావము గలది. విపాకమునగూడ కారవుగుచిగనే యుండును. వాతకఫములను పోగొట్టును. వాతోదరమును, గ్రహణీరోగమును, మూలశంకలను నిర్మూలించును. పాండురోగమును, క్షయయును హరించును. క్రిములను, దురదలను బోగొట్టును. ఎఱ్ఱచిత్రమూలమునకును, నల్లచిత్రమూలమునకున్న యించుమించుగ నివియే గుణములుకాని కొన్ని విశేషగుణములుకూడ కలవు. ఈ రెండును గూడ రసమును బంధించును. లోహస్వర్ణీకరణమునందుగూడ వాడుదురు. నల్లచిత్రమూలమునకు వెండ్రుకలను నల్లపరుచు గుణముకలదు. పాలలో వేరు వేసిన పాలు నల్లబడునని కూడ చెప్పుదురు. మొత్తమున నీ రెండును అమూల్యద్రవ్యములు.

ప్రయోగములు

ఉబ్బులకు :— చిత్రమూలవు ఆకులు తరిగి కూరగా వండిపెట్టిన ఉబ్బులు తగ్గును. (వంగసేన, శోథ. చి.)

గ్రహణికి :—చిత్రమూలము పెద్దములకలయొక్క తోరమును వారమురోజులు స్రవింపజేసి పిమ్మట దానిని దీసి దానికి రెండురెట్లు ఆవునేతిలో కలిపి వాని ఘృతపాకముగా కాచి సేవించిన జఠరదీప్తిని గలిగించి గ్రహణిరోగమును నివారించును.

మేదోరోగమునకు :—చిత్రమూలముయొక్క వేరు చూర్ణము తేనెతో సేవించుచు హితభోజనుడై యున్న మేదోరోగములు హరించును. (వంగసేన, మేదోధికారమున)

బోదకాలునకు :—చిత్రమూలవు వేరు ముద్దగాని, దేవదారుగాని లేక రెండునుగాని పైన లేపనముజేసిన గుణకారిగా నుండును.

రసాయనార్థం :—నలుపు మొగుపురంగులు గల చిత్రమూలములలో దేనినిగాని వేరుతీసి నీడను యెండించి చూర్ణమును జేసి ఆచూర్ణమును నేతితోగాని లేక నెయ్యి తేనె కలిపిగాని లేక పాలతోగాని అదియును లేనిచో నీళ్లతోగాని యొక మాసమురోజులు సేవించిన హితాన్నాశనుడగుచో రోగములు లేకుండ నిస్సంశయముగా నూరు సంవత్సరములు జీవించును. మంచినూనెతో తీసుకొనిన దుస్సాధ్యమైన వాతములను గూడ హరించును. గోమూత్రముతో సేవించిన అసాధ్య కుష్ఠరోగములును, బొల్లియు నివారణమగును. మజ్జిగతో త్రాగిన మూలశంఖలు మొదలగు గుదరోగము లన్నియు హరించును. (వాగ్భటము 36. అ. ఉ. స్థానము)

మూలశంఖలకు :—చిత్రమూలమును, శొంఠియు కలిపి సీధుమద్యముతో పానము జేసిన మూలశంఖలు హరించును. (చరకము)

కఫకానలకు :—చిత్రమూలపు వేరును, తెల్లబాడిద వేరును బెరడులను మాత్రమే గ్రహించి నీళ్లతో నూరి రసముతీసి పొంగించి దానితో తేనె కలిపి యిచ్చిన దారుణములైన కఫకానలు శమించును. చిత్రమూలవు వేరు వంటికి తాకిన నిప్పువలె పుండగును. చిమగని వ్రణములను గాని, గ్రంథులనుగాని పుండగుటకై చిత్రమూలమును పైన రాయుదురు. చిత్రమూలము గర్భిణీస్త్రీలకు వాడకూడదు. గర్భస్రావమును గలిగించును. పైన లేపనము చేయుటవలన పక్వముగాని వ్రణములు పక్వమగుటయు, పక్వవ్రణములు చిమగుటయు గలుగును.

Reg. N. M. 3048 PRABUDDHANDHRA

ఆధునికాంధ్రవాఙ్మయము

మా వద్దనున్న గ్రంథాలన్నీ దొరకును. రూపాయకు తక్కువ ఖరీదు పుస్తకాలు వి.పి.గా పంపము. పోస్టుఖర్చులు కొనువారే భరించాలి

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి

వీరపూజ—చరిత్ర	౦	౧౨
రక్షాబంధనము—డిటెక్టివ్ నవల	౧	౦
శ్మశానవాటిక—డిటెక్టివ్ నవల	౦	౧౨
మిథునానురాగము—చారిత్రిక నవల	౧	౦
అనాథబాలిక—సాంఘిక నవల	౦	౬
కాలకంఠి—నాటకము	౦	౧౨
విజయనగరరాజుల కథలు	౦	౨
చిత్తూరురాజుల కథలు	౦	౩
ఢిల్లీచక్రవర్తుల కథలు	౦	౩
గోల్కొండనవాబుల కథలు	౦	౨
శృంఖల—విమర్శగ్రంథము	౦	౧౨

డా. చిలుకూరి నారాయణరావుగారివి

[illegible]	౧	౦
ప్రాచీన విద్యాపీఠములు	౧	౪
[illegible]—నాటకము	౧	౪
సంస్కృతలోకోక్తులు	౧	౦
[illegible]—నాటకాలు	౦	౧౨
అశోకుని ధర్మశాసనములు	౨	౧
ఉమర్ ఖయ్యామ్—రుబాయత్	౦	౮
ఉపనిషత్తులు	౦	౬

చింతా దీక్షితులుగారివి

శబరి—[illegible] నాటకము	౧	౦
ఏకాదశి—౧౧ చిన్నకథలు	౦	౧౨
[illegible]	౦	౧౨

గుడిపాటి వెంకటాచలంగారివి

[illegible]—కాళింది	౦	౧౨
బిడ్డలశిక్షణ	౦	౮

నోరి నరసింహశాస్త్రిగారివి

గీతమాలిక	౦	౧౨
సోమనాథ విజయము	౦	౧౨
భాగవతావతరణము	౦	౮

జనమంచి వెంకటరామయ్యగారివి

నవకుసుమ [illegible]—ఖండకావ్యసంపుటి	౧	౪
మాలతీమాధవము—నాటకము	౦	౧౨
రాజశేఖరుని వృద్ధసాలభంజిక నాటకము	౦	౪

శ్రీపాద కామేశ్వరరావుగారివి

చంద్రగుప్త	నాటకము	౧	౪
భారతీమణి	డిటో	౧	౦
రాణాప్రతాపసింహ	డిటో	౧	౪
శివాజీశీలము	డిటో	౧	౪
లీలావతీసులోచనలు	డిటో	౧	౦
బిల్వమంగళ	డిటో	౧	౦
శ్రీమాధవాచార్యవిద్యారణ్య		౧	౦
చిత్రశ్రీ	డిటో	౧	౦
ఒకపెగ్గు	డిటో	౧	౯
పునర్వివాహము	డిటో	౧	౦
తగినశాస్తి	డిటో	౧	౦
సంభాజీనిర్యాణము	డిటో	౧	౦
కళాపాహాడ్	డిటో	౧	౦
సాహిత్యమీమాంసవిమర్శగ్రంథము		౧	౮
నాటకవిమర్శ	డిటో	౨	౦
కొత్తల్లుడు	ప్రహసనము	౦	౪
పిసినిగొట్టు	డిటో	౦	౪
జగన్నాథమాహాత్మ్యము—ప్రబంధము		౦	౧౨

బరంపురం కళాప్రచారక సమితివారివి

రాయబారము—మొదటిసంపుటము	౧	౦

జయంతిపురం జమీందారుగారివి

భారతదేశపురల్లు	౦	౧

మల్లంపల్లి సోమశేఖరశర్మగారివి

అమరావతీస్తూపము	౦	౧౨

విశ్వనాథ సత్యనారాయణగారివి

వేనరాజు	౧	౦
అనార్కలీ	౧	౦
కిన్నెరసానిపాటలు	౧	౦
ఆంధ్రప్రశస్తి	౧	౦
ఏకవీర	౧	౦

మండపాక పార్వతీశ్వరశాస్త్రిగారివి

పాలవెల్లి	౦	౮
తేనెపట్టు	౦	౮
[illegible]	౦	౧౨
విరిసెజ్జ	౦	౮

పూలతోట గ్రంథమాలవారివి

తెలుగు స్తంభాలగుడి శాసనము	[illegible]	[illegible]
మల్లికార్జునరావు. సాంఘికనవల	[illegible]	౧౦

దిగవల్లి వేంకటశివరావుగారివి

ఇంగ్లీషుతెనుగుపారిభాషికనిఘంటువు	[illegible]	[illegible]
అధినివేశ స్వరాజ్యం (స్థానప్రతి)	[illegible]	౮
సహకారవస్తునిలయోద్యమము	౧	౦
భారతదేశస్థితిగతులు	౦	౨

బసవరాజు అప్పారావుగారివి

గీతములు	౦	౮

విజ్ఞానచంద్రికామండలివారివి

[illegible]వ్యాసావళి ౧ భాగము	౨	౦
వృక్షశాస్త్రము	౨	౪
పాతాళభైరవి	౧	౪
రాయచూరుయుద్ధం	౧	౪
కందుకూరి వీరేశలింగంపంతులుగారి స్వీయ చరిత్ర ౨ వ భాగము	౧	౧౦
అమెరికాసంయుక్తరాష్ట్రాలు	౧	౮
అల్లాహో అక్బరు	౧	౧౪
దక్షిణాఫ్రికా	౨	౦
హిందూమహాయుగము	౧	౪
హైందవచక్రవర్తుల జీవితములు	౦	౪
తురుష్క—ప్రజాస్వామికము	౧	౦

మారేపల్లి రామచంద్రశాస్త్రిగారివి

విల్హణీయం	౦	౮
పారిజాతాపహరణం	౦	౮
కథారత్నాకరం	౦	౧౦

సీరము సుభద్రయామ్మగారివి

కుచేలవిజయము	౦	౮

పురాణం సూరిశాస్త్రిగారివి

నాట్యోత్పలము	౧	౦
నాట్యకోశము	౧	౦
విమర్శపారిజాతము	౧	౦
ఆంధ్రభాషాసంస్కరణము	౦	౪

వలయువారు : కళాభివర్ధని పరిషత్తు, కలవరగి వారి యింట్లో, [illegible] పేట రాజమండ్రి అని వ్రాయాలి.

రాజమహేంద్రవరం : శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారి సరస్వతీ పవర్ ప్రెస్ యందు ముద్రితమై శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే ప్రకటింపబడినది. [illegible]